# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 305, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) శుక్రవారం - 17- జనవరి - 2025


## ఉద్యోగులు, పెన్షనర్లకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త



8వ వేతన సంఘం ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం

వేతన సంఘం సిఫార్సుల మేరకు వేతనాలు పెరగనున్నాయి

2026 జనవరి 1 నుంచి అమల్లోకి కొత్త వేతనాలు

## ఒక్కటైన 2 శాటిలైట్లు.. డాకింగ్ సక్సెస్ వెనుక ఇస్రో ప్లానేంటి !




హైదరాబాద్: ఇస్రో ప్రయోగించిన రెండు ఉపగ్రహాలు .. ఇవాళ అంతరిక్షంలో అనుసంధానం అయ్యాయి. స్పేడెక్స్ డాకింగ్ ప్రక్రియ విజయవంతమైనట్లు ఇవాళ ఇస్రో ప్రకటించింది. ఇది చరిత్రాత్మక సందర్భమని ఇస్రో తన ట్వీట్‌లో వెల్లడించింది. సుమారు 15 మీటర్ల దూరం నుంచి 3 మీటర్ల దూరం వరకు రెండు శాటిలైట్లను తీసుకువచ్చేందుకు ఇస్రో పలు ప్రయత్నాలు చేపట్టింది. రెండు సార్లు డాకింగ్ ప్రాసెస్‌ను వాయిదా కూడా వేసింది. కానీ ఇవాళ ఆ ప్రక్రియను విజయవంతంగా ముగించింది.

## సైఫ్ అలీ ఖాన్ పై దాడి... లారెన్స్ బిష్ణోయ్ ను ప్రస్తావిస్తూ బీజేపీపై విరుచుకుపడ్డ కేజ్రీవాల్



2

- సైఫ్ పై దాడి జరిగిందనే విషయం తెలిసి షాక్ కు గురయ్యానన్న కేజ్రీవాల్
- సెలబ్రిటీలకే రక్షణ లేకపోతే... సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్న
- మహారాష్ట్రలోని డబుల్ ఇంజిన్ ప్రభుత్వంపై మండిపాటు

# 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారడమే ఏపీ లక్ష్యం..

### టెక్నాలజీ మనుషులను ఎక్కడికో తీసుకెళ్లింది: చంద్రబాబు

సచివాలయంలో సీఎం చంద్రబాబు మీడియా సమావేశం

గతంలో తాను టెక్నాలజీ గురించి మాట్లాడితే హేళన చేశారని వెల్లడి

ఇప్పుడు సెల్ ఫోన్ లేకుండా ఉండలేని పరిస్థితి వచ్చిందని వివరణ



అమరావతి : ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర సచివాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. పోలవరం ప్రాజెక్టు ఏపీకి జీవనాడి అని అన్నారు. కానీ గత ప్రభుత్వ హయాంలో పోలవరం ప్రాజెక్టును గోదావరిలో కలిపేశారని వ్యాఖ్యానించారు. అదే సమయంలో అమరావతిని కూడా భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఎవరైనా వెనుకాడే పరిస్థితి నెలకొందని తెలిపారు. గతంలో తాను టెక్నాలజీ గురించి, ఐటీ గురించి మిగతా..2లో

## భారీగా అనర్హులు... పెన్షన్ కట్



2లో

అమరావతి : సామాజిక పెన్షన్లను పెద్ద మొత్తంలో పెంచి ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం లబ్దిదారులకు అందిస్తోంది. నిజానికి దేశంలో ఎక్కడా లేని విధంగా నాలుగు వేల రూపాయలను పెన్షన్ గా అందించే ఏకైక స్టేట్ గా ఏపీ నిలిచింది. దీని కోసం వేలాది కోట్ల రూపాయలు ఖజానా నుంచి ఖర్చు అవుతున్నాయి. / అయితే అర్హులు ఎంతమంది ఉన్నా పెన్షన్లు ఎంత మొత్తం అయినా ఇచ్చే విషయంలో తప్పు లేదు. కానీ అనర్హులు పెన్షనర్లుగా ఉంటే మాత్రం అది ప్రజా ధనం వృధా కింద లెక్క. అంతే కాదు చాలా మంది అర్హులకు అన్యాయం జరిగినట్లుగా కూడా చూడాలి. ఈ నేపథ్యంలో అనర్హులను భోగస్ లబ్దిదారులను ఏరివేసేందుకు కూటమి సర్కార్ ఆ మధ్య కాలంలో పెద్ద ఎత్తున ప్రత్యేక సర్వేను నిర్వహించింది.

## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై కేఏ పాల్ సంచలన ఆరోపణలు



2

- రేవంత్ రెడ్డి కట్టిన పన్నులతోనే ఢిల్లీలో కాంగ్రెస్ కార్యాలయాన్ని నిర్మించిందన్న పాల్
- మోదీ, రేవంత్ రెడ్డిలను ఎదుర్కొనే సత్తా తనకే ఉందని వ్యాఖ్య
- రెడ్ల పార్టీలోని బీసీలు బయటకు రావాలని పిలుపు

## రేవంత్ రెడ్డి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచార పోస్టర్‌ను విడుదల చేయడంపై బండి సంజయ్ విమర్శలు



2లో

- ఢిల్లీలోనూ కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదని బండి సంజయ్ వ్యాఖ్య
- మోసపూరిత హామీలతో హర్యానా, మహారాష్ట్ర ఎన్నికలకు వెళ్లి ఓడిపోయిందని వెల్లడి
- తెలంగాణలో విఫలమైన మాదిరే ఢిల్లీలోను హామీలు విఫలమవుతాయని జోస్యం

# తెలంగాణలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం... ఢిల్లీ ప్రజలు మాకు అవకాశమివ్వాలి: రేవంత్ రెడ్డి

రైతులకు రూ.2 లక్షలు ఇచ్చామని, 55 వేల ఉద్యోగాలు కల్పించామన్న సీఎం

ఢిల్లీలోను అవకాశమిస్తే సంక్షేమ పథకాలు అమలు చేస్తామని వెల్లడి

ఢిల్లీలో కాంగ్రెస్ గెలిస్తే సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్న రేవంత్ రెడ్డి



ఢిల్లీ : తెలంగాణలో తాము ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని ఢిల్లీ ప్రజలను ఉద్దేశించి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీని అమలు చేశామని, 55 వేల ఉద్యోగాలు కల్పించామని, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని వెల్లడించారు. ఢిల్లీలోనూ తమకు అవకాశమిస్తే సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలకు ఇచ్చిన హామీలకు సంబంధించి పోస్టర్లను సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణలో విజయవంతంగా హామీలను అమలు చేస్తున్నామన్నారు. రైతులకు రుణమాఫీ చేశామన్నారు. నరేంద్రమోదీ, అరవింద్ కేజ్రీవాల్... వీరి పేర్లు మాత్రమే వేర్వేరు అని, కానీ అబద్ధాలు చెప్పడంలో ఇద్దరూ ఒకటే అన్నారు. ఢిల్లీలో కాంగ్రెస్ గెలిస్తే 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని, రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని కాంగ్రెస్ హామీలు ఇచ్చింది. అలాగే ఉచిత రేషన్ కిట్లు, నిరుద్యోగ యువతకు ప్రతి నెల రూ.8,500, మహిళలకు ప్రతి నెల రూ.2,500 ఆర్థిక సాయం, రూ.25 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా వంటి హామీలు ఇచ్చింది.

## కేరళలో జీవ సమాధి కలకలం...

### మృతదేహాన్ని బయటికి తీసిన పోలీసులు



2

కేరళలో ఓ వ్యక్తి జీవ సమాధి అయినట్టు వార్తలు

హైకోర్టు ఉత్తర్వులతో సమాధిని తవ్విన పోలీసులు

పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలింపు

## 7 గంటల పాటు ప్రశ్నల వర్షం కురిపించిన ఈడీ

- ఈ-కార్ రేసులో ముగిసిన ఈడీ విచారణ
- రూ. 45 కోట్లు పౌండ్లుగా మార్చి పంపడంపై ఈడీ ప్రశ్నలు
- రెండో సీజన్ లో ఏస్ నెక్ట్స్ తప్పుకోవడంపై కూడా ప్రశ్నల వర్షం





హైదరాబాద్ : ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో ఏ1 నిందితుడిగా ఉన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈడీ విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. ఉదయం 10.30 గంటలకు ఈడీ కార్యాలయంలోకి కేటీఆర్ వెళ్లారు. ఏడు గంటలకు పైగా కేటీఆర్ ను ఈడీ అధికారులు విచారించారు. విచారణ మధ్యలో కేటీఆర్ కు లంచ్ బ్రేక్ ఇచ్చిన ఈడీ అధికారులు... భోజన విరామం అనంతరం కేటీఆర్ ను మరింత లోతుగా ప్రశ్నించినట్లు సమాచారం. కారు రేసు నిర్వహణలో విదేశీ మిగతా..2లో

## బాబు ఇంటికి అమిత్ షా..



అమరావతి : ఏపీ సీఎం చంద్రబాబు ఇంటికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా రానున్నారు. ఈ నెల 18న ఏపీ పర్యటనకు వస్తున్న అమిత్ షా.. చంద్రబాబు ఇంట్లో విందుకు హాజరుకానున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారిగా రాష్ట్రానికి వస్తున్న కేంద్ర హోంమంత్రి ప్రత్యేకంగా చంద్రబాబు ఇంటికి వెళనుండటం రాజకీయంగా ఆసక్తిరేపుతోంది. / రెండు రోజుల మిగతా..2లో

## తెలంగాణలో ఒకేసారి నాలుగు పథకాలు అమలు.. ఫుల్ డిటైల్స్..




2లో

హైదరాబాద్: తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన గ్యారెంటీలను పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు సన్నాహాలను ప్రారంభించింది. ఇప్పటికే.. మహిళలకు ఉచిత బస్సు, రూ.500 గ్యాస్ సిలిండర్, ఫ్రీ కరెంట్, ఆరోగ్యశ్రీ సాయం రూ.10లక్షలకు పెంపు తదితర వాటిని అమలు చేసింది.. రైతులకు రుణమాఫీ సైతం చేసింది.. అయితే.. మరికొన్ని పథకాలను క్షేత్రస్థాయిలో ప్రారంభించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది.. మరికొన్ని రోజుల్లో మరో నాలుగు కొత్త పథకాలు ప్రారంభించేందుకు సిద్ధమైంది. జనవరి 26 నుంచి రైతు భరోసా పంట పెట్టుబడి సాయం, మిగతా..2లో

## ఉద్యోగులు, పెన్షనర్లకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త

న్యూఢిల్లీ : ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈరోజు జరిగిన కేబినెట్ సమావేశంలో ఉద్యోగులు, పెన్షనర్లకు అనుకూలంగా నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. వేతన సంఘం సిఫార్సుల మేరకు వేతనాలు పెరగనున్నాయి. 2026 జనవరి 1 నుంచి కొత్త వేతనాలు అమల్లోకి వస్తాయి. త్వరలో కొత్త కమిషన్ కు చైర్మన్, ఇద్దరు సభ్యులను నియమించనున్నారు. మరోవైపు, శ్రీహరికోటలోని షార్‌లో మూడో లాంచ్ ప్యాడ్ నిర్మాణానికి కూడా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ.3,985 కోట్ల వ్యయంతో మూడో లాంచ్ ప్యాడ్‌ను నిర్మించనున్నారు. ఎన్‌జీఎల్‌వీ ప్రయోగాలకు అనుగుణంగా మూడో లాంచ్ ప్యాడ్ నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఎన్‌జీఎల్‌వీ ద్వారా భారీ ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టే అవకాశం ఉంటుంది.

## ఒక్కటైన 2 శాటిలైట్లు..

## డాకింగ్ సక్సెస్ వెనుక ఇస్రో ప్లానేంటి !

మొదటి పేజి తరువాయి

డాకింగ్ స్టంట్‌లో సక్సెస్ కావడంతో.. ఆ ప్రక్రియను చేపట్టిన నాలుగవ దేశంగా ఇండియా నిలిచింది. భారత ప్రధాని మోదీ.. ఇస్రో టీమ్‌కు కంగ్రాట్స్ కూడా తెలిపారు. డిసెంబర్ 30వ తేదీన 220 కేజీల బరువున్న రెండు శాటిలైట్లను నింగిలోకి పంపింది ఇస్రో. 450 కిలోమీటర్ల దూరంలో ఉన్న కక్ష్యలోకి ఆ ఉపగ్రహాలు వెళ్లాయి. ఆ తర్వాత ఆ రెండు ఉపగ్రహాలను అనుసంధానం చేసేందుకు ఇస్రో ప్రయత్నాలు చేపట్టింది. తొలుత జనవరి 7, ఆ తర్వాత జనవరి 9వ తేదీల్లో డాకింగ్ ప్రాసెస్‌కు ప్రయత్నించింది. కానీ రెండు ప్రయత్నాలను వాయిదా వేయాల్సి వచ్చింది. ఇంతకీ డాకింగ్ ఎలా చేస్తారో తెలుసుకుందాం. వేగంగా వెళ్తున్న రెండు స్పేస్‌క్రాఫ్ట్‌లను.. ఒకే కక్ష్యలో దగ్గరకు తీసుకువస్తారు. మాన్యువల్‌గా లేదా ఆటోమెటిక్‌గా ఆ ప్రక్రియను చేపడుతారు. ఆ తర్వాత రెండు ఉపగ్రహాలు లేదా స్పేస్‌క్రాఫ్ట్‌లు.. అంతరిక్షంలో ఒక్కటవుతాయి. ఆ అనుసంధాన ప్రక్రియను డాకింగ్ అని పిలుస్తారు. ఒకవేళ భారీ పేలోడ్లను నింగిలోకి ఒకేసారి మోసుకెళ్లలేని పక్షంలో.. వేర్వేరు పేలోడ్లతో వెళ్లిన ఉపగ్రహాలను, స్పేస్‌క్రాఫ్ట్‌లను నింగిలో డాకింగ్ చేస్తారు. 2035లోగా స్పేస్ స్టేషన్ నిర్మించాలని ఇండియా భావిస్తున్నది. 2040లోగా మనుషుల్ని చంద్రుడిపై పంపే యోచనలో కూడా ఉన్నది. అయితే ఆ లక్ష్యాలు నిజం కావాలంటే, వాటికి అనువైన వాస్తవ పరిస్థితుల్ని ఎదుర్కొనేందుకు ఇస్రో ప్రయోగాలు చేపడుతున్నది. కీలకమైన టెక్నాలజీపై దృష్టి పెట్టింది. హెవీ రాకెట్ల ద్వారా మోసుకెళ్లే పేలోడ్లను .. అనుసంధానం చేయాలంటే డాకింగ్ ప్రక్రియ కీలకమైంది. అయితే ఆ సామర్థ్యాన్ని పెంచుకునేందుకు ఇస్రో ఈ ప్రయోగం చేపట్టినట్లు తెలుస్తోంది. చంద్రయాన్4 ప్రాజెక్టులో భాగంగా చంద్రుడి మీద నుంచి శ్యాంపిళ్లను తెచ్చేందుకు ఇస్రో ప్లాన్ చేసింది. అయితే దానికి కూడా డాకింగ్ సామర్థ్యం అవసరం ఉంటుంది. శాటిలైట్లు అనుసంధానం అయిన తర్వాత ఒక్కటి అవుతాయి. వాటి మధ్య ఎలక్ట్రికల్ పవర్ షేర్ అవుతుంది. ఆ తర్వాత ఇస్రో శాస్త్రవేత్తలు రెండు శాటిలైట్లకు కమాండ్లు పంపిస్తారు. ఒకవేళ కమాండ్లు సక్సెస్ అయితే, ఆ తర్వాత స్పేస్‌క్రాఫ్ట్ అన్‌డాక్ అవుతుంది. రెండేళ్ల పాటు అంతరిక్ష పరిశోధనలు జరుగుతాయి. సాధారణంగా అంతర్జాతీయ స్పేస్ స్టేషన్‌కు రెగ్యులర్‌గా డాకింగ్ ఉంటుంది. ఆస్ట్రోనాట్లు వచ్చి వెళ్తున్న ప్రతిసారి.. స్పేస్ స్టేషన్‌తో స్పేస్‌క్రాఫ్ట్ అనుసంధానం జరుగుతూనే ఉంటుంది. డాకింగ్ టెక్నాలజీలో భారత్ తన సామర్థ్యాన్ని పెంచుకుంటే, భవిష్యత్తు ప్రయోగాలు మరింత సులువు కానున్నాయి. 1966లో అమెరికా తొలిసారి జెమిని8 స్పేస్‌క్రాఫ్ట్‌ను.. ఎజెనా స్పేస్‌క్రాఫ్ట్‌తో డాకింగ్ చేసింది. 1967లో కాస్మోస్ 186, కాస్మోస్ 188 స్పేస్‌క్రాఫ్ట్‌లను ఆటోమెటిక్ డాకింగ్ చేసింది. 2011లో టియాంగ్‌గాంగ్ స్పేస్ ల్యాబ్‌తో .. షెన్‌జౌ8 స్పేస్‌క్రాఫ్ట్‌ను చైనా విజయవంతంగా డాకింగ్ చేసింది.

## సైఫ్ అలీ ఖాన్ పై దాడి...

## లారెన్స్ బిష్ణోయ్ ను ప్రస్తావిస్తూ బీజేపీపై విరుచుకుపడ్డ కేజ్రీవాల్

న్యూఢిల్లీ : బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీ ఖాన్ పై దుండగుడు కత్తితో దాడి చేసిన ఘటన యావత్ దేశాన్ని షాక్ కు గురి చేస్తోంది. ప్రస్తుతం ఆయన ముంబైలోని లీలావతి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై ఆప్ అధినేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ స్పందిస్తూ... బీజేపీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. గ్యాంగ్ స్టర్ లారెన్స్ బిష్ణోయ్ గుజరాత్ లోని సబర్మతి జైల్లో ఉన్నప్పటికీ నిర్భయంగా వ్యవహరిస్తున్నాడని ఆయన మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఆయనకు రక్షణ కల్పిస్తున్నట్టుగా కనిపిస్తోందని చెప్పారు. ఎంతో సురక్షితమైన ప్రదేశంలో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీఖాన్ నివసిస్తున్నారని... ఆయన ఇంట్లో ఆయనపై దాడి జరగడం ఆందోళన కలిగించే విషయమని చెప్పారు. సైఫ్ పై దాడి జరిగిందనే విషయం తెలిసి తాను షాక్ కు గురయ్యానని అన్నారు. ముంబైలో నివసిస్తున్న వారికి అక్కడి ప్రభుత్వం రక్షణ కల్పించలేకపోతోందని కేజ్రీవాల్ దుయ్యబట్టారు. సైఫ్ పై దాడి జరిగిన నేపథ్యంలో మహారాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వంపై పలు అనుమానాలు కలుగుతున్నాయని చెప్పారు. గతంలో సల్మాన్ ఖాన్ ను అటాక్ చేశారని, బాబా సిద్దిఖీని చంపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సెలబ్రిటీలకే రక్షణ లేకపోతే... సామాన్య ప్రజల సంగతి ఏమిటని ప్రశ్నించారు. మహారాష్ట్రలోని డబుల్ ఇంజిన్ ప్రభుత్వం మంచి పాలన అందించడం లేదు, ప్రజలకు రక్షణ కల్పించడం లేదని మండిపడ్డారు. కేజ్రీవాల్ వ్యాఖ్యలపై బీజేపీ ఢిల్లీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్ దేవా స్పందించారు. ఏ ఆధారాలతో ఈ విధంగా కేజ్రీవాల్ మాట్లాడుతున్నారని ఆయన ప్రశ్నించారు. ఢిల్లీలో మీరు అధికారంలో ఉన్నారని... ఢిల్లీలో మీ ప్రభుత్వ హయాంలో నెలకొన్న దారుణ పరిస్థితుల గురించి మాట్లాడాలని అన్నారు. ం

## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై కేఏ పాల్ సంచలన ఆరోపణలు

హైదరాబాద్ : రేవంత్ రెడ్డి తెలంగాణలో వసూలు చేసిన పన్నులతో ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని నిర్మించుకుందని ప్రజాశాంతి పార్టీ అధినేత కేఏ పాల్ సంచలన ఆరోపణలు చేశారు. తెలంగాణలో రెడ్డి రాజ్యాన్ని పడగొట్టి... బీసీ రాజ్యాన్ని నిర్మించాల్సి ఉందన్నారు. ఈరోజు ఆయన వరంగల్‌లో మీడియాతో మాట్లాడుతూ... ప్రధాని నరేంద్రమోదీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని ఎదుర్కొనే సత్తా తనకు తప్ప ఎవరికీ లేదన్నారు. వరంగల్‌లో మీట్ ది ప్రెస్ పెట్టకుండా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తనను అడ్డుకున్నారని ఆరోపించారు. తాను సదాశివపేటను అభివృద్ధి చేసినట్లుగా వరంగల్ జిల్లాను అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజాశాంతి పార్టీని గెలిపించాలని ప్రజలకు సూచించారు. వంద రోజుల్లో ఉచిత విద్య, వైద్యం అందిస్తామన్నారు. కడియం శ్రీహరి నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. తెలంగాణలో ఇన్వెస్టర్లను పక్కన పెట్టి అదానీకి అన్నీ కట్టబెడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రాష్ట్ర అప్పులు భారీగా పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రెడ్ల పార్టీలలోని బీసీలు బయటకు రావాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ, సీఎం రేవంత్ రెడ్డిని రాజకీయంగా ఎదుర్కొందామన్నారు. చిత్తశుద్ధి ఉన్న ఏ ఒక్క బీసీ, ఎస్సీ, ఎస్టీ కూడా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయకూడదన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజాశాంతి గెలుస్తుందని, తాను ముఖ్యమంత్రిని కావడం ఖాయమన్నారు.

## కేరళలో జీవ సమాధి కలకలం...

## మృతదేహాన్ని బయటికి తీసిన పోలీసులు

న్యూఢిల్లీ : కేరళలో ఓ వ్యక్తి జీవ సమాధి అయినట్టు వచ్చిన వార్తలు సంచలనం సృష్టించాయి. ఆ వ్యక్తి పేరు గోపన్ స్వామి. తిరువనంతపురంకు చెందిన గోపన్ స్వామి జీవ సమాధిలోకి వెళ్లారంటూ ఇటీవల ఆయన కుటుంబ సభ్యులు ప్రచారం చేశారు. ఈ మేరకు పోస్టర్లు వేశారు. అయితే గోపన్ స్వామి జీవ సమాధి అయ్యాడన్న విషయం బంధువులకు, స్థానికులకు తెలియకపోవడంతో ఈ వ్యవహారం అనుమానాలు రేకెత్తించింది. దీనిపై గోపన్ స్వామి కుమారులు రాజేశన్, సనందన్ స్పందిస్తూ... తాను జీవ సమాధి అయ్యేటప్పుడు ఎవరూ చూడరాదని తమ తండ్రి చెప్పాడని, అందుకే తాము ఎవరికీ చెప్పలేదని వెల్లడించారు. ఈ వ్యవహారం ప్రభుత్వ వర్గాల వరకు వెళ్లడంతో, సబ్ కలెక్టర్ ఆల్ ఫ్రెడ్ ఓవీ రంగంలోకి దిగారు. తిరువనంతపురంలోని నెయ్యాటింకర వద్ద ఉన్న ఓ దేవాలయం సమీపంలో గోపన్ స్వామి జీవ సమాధి అయినట్టు కుటుంబ సభ్యులు చెప్పగా.... ఆ సబ్ కలెక్టర్ పోలీసుల సాయంతో ఆ ప్రదేశానికి వెళ్లారు. ఆ సమాధిని తవ్వుతుండగా కుటుంబ సభ్యులు అడ్డుకున్నారు. దాంతో, హైకోర్టు నుంచి ఉత్తర్వులు తెచ్చుకున్న అధికారులు... భారీగా పోలీసులను రంగంలోకి దింపి తవ్వకం కొనసాగించారు. సమాధి లోపల కూర్చుని ధ్యానం చేస్తున్న స్థితిలో గోపన్ స్వామి మృతదేహం కనిపించిందని, సమాధిలో ఆయన ఛాతీవరకు పూజా సామగ్రితో నింపారని పోలీసులు వెల్లడించారు. కాగా, గోపన్ స్వామి మృతదేహాన్ని వెలికితీసిన పోలీసులు పోస్టుమార్టం కోసం తిరువనంతపురం వైద్య కళాశాల ఆసుపత్రికి తరలించారు.

## బాబు ఇంటికి అమిత్ షా..

మొదటి పేజి తరువాయి



రాష్ట్ర పర్యటనకు వస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంట్లో విందు భేటీ జరపనున్నారు. అమిత్ షా కోసం చంద్రబాబు ప్రత్యేక భోజన ఏర్పాట్లు చేస్తున్నారు. ఏపీలో ప్రత్యేక వంటకాలను తయారు చేయిస్తున్నారు. తాపేశ్వరం కాజా, బందరు లడ్డూతోపాటు గోదావరి వంటకాలను కేంద్ర హోంమంత్రి కోసం సిద్ధం చేయాలని చంద్రబాబు సూచించినట్లు సమాచారం. అదేవిధంగా శాఖాహార, మాంసాహారాలతో రాగి సంకటిని తయారు చేయిస్తున్నారు. బీజేపీ, టీడీపీ మధ్య సంబంధాలు బలోపేతమవుతున్నాయనేందుకు ఈ భేటీ సంకేతంగా చెబుతున్నారు. అధికారిక పర్యటన నిమిత్తం రాష్ట్రానికి వస్తున్న అమిత్ షా ఎన్ఐడీఎం, ఎన్డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్ ను ప్రారంభించనున్నారు. ఈ నెల 19న జరిగే ఈ కార్యక్రమానికి హాజరుకావాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబుతోపాటు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు కేంద్ర ప్రభుత్వం ఆహ్వానాలు పంపింది. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమాలకు రాష్ట్రానికి వస్తున్న అమిత్ షాను తమ ఇంటికి రావాల్సిందిగా చంద్రబాబు ఆహ్వానించడంతో ఒక రోజు ముందుగా వచ్చి చంద్రబాబు ఇంట్లో విందు ఆరగించనున్నారు. ఇక రాష్ట్రంలో శాంతిభద్రతలు, మావోయిస్టుల ప్రభావంతోపాటు కూటమి పార్టీల మధ్య రాజకీయ ఎత్తుగడలపై అమిత్ షా చర్చించనున్నారు.

## 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారడమే ఏపీ లక్ష్యం..

మొదటి పేజి తరువాయి



మాట్లాడితే అవహేళన చేశారని, కానీ ఇవాళ అదే టెక్నాలజీ తిండి పెట్టడం కాదు... మనుషులను ఎక్కడికో తీసుకెళుతోందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఇప్పటిరోజుల్లో సెల్ ఫోన్ లేకుండా ఉండలేని పరిస్థితి నెలకొందని అన్నారు. అప్పట్లోనే రెండో తరం ఆర్థిక సంస్కరణల గురించి ఆలోచించానని, మలేసియాలో మెరుగైన రోడ్లను చూసి, భారత్ లోనూ అలాంటి రోడ్లు ఉండాలని అప్పటి ప్రధాని వాజ్ పేయికి వివరించానని చంద్రబాబు గుర్తుచేశారు. నిధులు ఎక్కడ్నించి వస్తాయని వాజ్ పేయి అన్నారని, దాంతో ఆయనకు రోడ్ల నిర్మాణంలో అనుసరించే వివిధ పద్ధతులు వివరించానని చెప్పారు. ఇప్పుడు ఫోర్ లేన్, సిక్స్ లేన్, 14 లేన్ల రహదారులు కూడా వచ్చాయని అన్నారు. హైదరాబాదుకు 160 కిలోమీటర్ల అవుటర్ రింగ్ రోడ్డు, 5 వేల ఎకరాల్లో ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు తీసుకువచ్చామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రానికి హైదరాబాద్ ద్వారానే అత్యధిక ఆదాయం వస్తోందని తెలిపారు. "ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అభివృద్ధి చేసి, సంపద సృష్టించి, పెరిగిన ఆదాయంతో మళ్లీ అభివృద్ధి చేస్తూనే, సంక్షేమ పథకాలకు నాంది పలికి, సాధికారతకు నిరంతరం చర్యలు తీసుకుంటామని చెప్పాం. ఇప్పుడు విజన్ 2047ని నిర్దేశించుకున్నాం. అందులో నిర్దిష్టమైన అంశాలకు స్థానం కల్పించాం. ఒక వ్యక్తి పూర్తిగా ఆనందంగా ఉంటే ఆ వ్యక్తి కుటుంబం పూర్తిగా ముందుకు పోయే పరిస్థితి ఉంటుంది. గతంలో తల్లిదండ్రులను వారి పిల్లలు సరిగ్గా చూసుకోలేని పరిస్థితి ఉండేది. ఇవాళ మేం పెన్షన్ ఇచ్చాం... దాంతో వృద్ధులను చూసుకోవడానికి వారి పిల్లలు సిద్ధంగా ఉన్నారు. అన్ని సంస్కృతుల కంటే మన సంస్కృతి ఎక్స్‌ట్రార్డినరీ. కుటుంబ వ్యవస్థ వల్ల భద్రత చాలా పర్ఫెక్ట్ గా ఉంటుంది. ఇటువంటి పటిష్టమైన వ్యవస్థ మన భారతదేశానికి మాత్రమే ఉంది. ఆధార్ వంటి వ్యవస్థ ఎక్కడా లేదు. భారత్ కు ఇదొక అడ్వాంటేజి. ప్రతి ఒక్క వ్యక్తిని ఆధార్ ద్వారా గుర్తించవచ్చు. గతంలో నేను ఏమేం చెప్పానో అవన్నీ ఇప్పుడు అమలులో ఉన్నాయి. ఇప్పుడు విజన్ డాక్యుమెంట్-2047ని తీసుకువస్తున్నాం. 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారడమే ఏపీ లక్ష్యం. 2047 నాటికి తలసరి ఆదాయం 42 వేల డాలర్లకు చేరాలి. ఈ లక్ష్యాలను సాకారం చేసేందుకు ప్రజలను భాగస్వామ్యం చేసుకుని ముందుకు వెళుతున్నాం" అని వివరించారు.

## రేవంత్ రెడ్డి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచార పోస్టర్‌ను విడుదల చేయడంపై బండి సంజయ్ విమర్శలు

హైదరాబాద్ : తెలంగాణలో ఇచ్చిన మోసపూరిత హామీలతో కాంగ్రెస్ పార్టీ గతంలో హర్యానా, మహారాష్ట్రలలోనూ ఎన్నికలకు వెళ్లి ఓటమి చవి చూసిందని, ఇప్పుడు ఢిల్లీలోనూ ఆ పార్టీకి ఓటమి తప్పదని కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ హామీల ప్రచార పోస్టర్‌ను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేశారు. ఈ పోస్టర్ విడుదలపై బండి సంజయ్ స్పందించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలే ఆ పార్టీ ఓటమికి టిక్కెట్ అని ఎద్దేవా చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ మోసపూరిత హామీలను ఇచ్చిందని, వాటిని అమలు చేయలేదన్నారు. ఆ హామీలను చూపిస్తూ హర్యానా, మహారాష్ట్ర ఎన్నికలకు వెళ్లి ఓడిపోయారని విమర్శించారు. ఇప్పుడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లోనూ రేవంత్ రెడ్డి ఇచ్చిన ఘనమైన హామీలు తెలంగాణలో ఇచ్చిన హామీల మాదిరిగా విఫలం కావడం ఖాయమన్నారు. కాంగ్రెస్ బూటకపు ప్రచారాలు, బూటకపు హామీలతో ఢిల్లీ తప్పుదోవ పట్టదన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల రూపంలో మరో ఓటమి ఎదురు చూస్తోందన్నారు.

## 7 గంటల పాటు ప్రశ్నల వర్షం కురిపించిన ఈడీ

మొదటి పేజి తరువాయి

కంపెనీకి కేబినెట్ అనుమతి కూడా లేకుండానే రూ. 45 కోట్లు బ్రిటన్ పౌండ్ల రూపంలో చెల్లించడంపై కేటీఆర్ ను అధికారులు ప్రశ్నించారు. నగదు బదిలీపై ప్రశ్నల వర్షం కురిపించారు. కార్ రేసు రెండో సీజన్ కు సంబంధించి హెచ్ఎండీఏను ఎందుకు పార్ట్ నర్ గా చేశారని ప్రశ్నించారు. తొలి సీజన్ లో ఉన్న ఏస్ నెక్ట్స్ ఎందుకు తప్పుకుందని అడిగారు. హెచ్ఎండీఏ నుంచి నిధుల బదలాయింపుపైనే ఎక్కువగా ఆయనను ప్రశ్నించారు. నిధుల బదలాయింపులో ఫెమా నిబంధనలను ఎందుకు ఉల్లంఘించారని ప్రశ్నించినట్టు సమాచారం. ఈడీ విచారణ అనంతరం ఆయనను అరెస్ట్ చేస్తారనే ఉత్కంఠ నెలకొన్నప్పటికీ... ఆయనను ఈడీ అధికారులు ఇంటికి పంపిస్తున్నారు. విచారణ పూర్తయిన తర్వాత కొన్ని ఫార్మాలిటీస్ ఉంటాయి. విచారణలో ఇచ్చిన స్టేట్మెంట్లకు సంబంధించి ఆయన సంతకాలు చేయాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత కేటీఆర్ ఈడీ కార్యాలయం నుంచి బయటకు వస్తారు. మరోవైపు, కేటీఆర్ రాక కోసం ఈడీ పరిసర ప్రాంతాల్లోకి బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో చేరుకున్నాయి. పోలీసులు కూడా గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

## భారీగా అనర్హులు...పెన్షన్ కట్

మొదటి పేజి తరువాయి



ఇది రాండం చెకప్ గా సాగిన సర్వేగా ఉంది. అయితే ఈ సర్వేలోనే భారీగా అనర్హులు ఉన్నట్లుగా తేలింది. అందులో ఎక్కువ శాతం కేసులు వికలాంగుల కోటాలోనే అని కూడా సర్వే నివేదికలో తేలింది అని అంటున్నారు. దాంతో ప్రభుత్వం ఇపుడు పూర్తి స్థాయి సర్వేను నిర్వహించాలని డిసైడ్ అయింది అని అంటున్నారు. ఇక ఈ సర్వే నివేదికను చూస్తే కనుక తక్కువ మోతాదులో వికలాంగత్వం ఉన్నా కూడా ఎక్కువగా ఉన్నట్లుగా రాయించుకుని పెన్షన్లు పొందుతున్నారని అంటున్నారు. %కాశ్రీంశీ =ఘుం% - మనవడుకి కేసీఆర్ గైడెన్స్... వీడియో హల్ చల్! ఇక ప్రభుత్వం వృద్ధాప్య పెన్షన్లు నాలుగు వేలుగా ఇస్తోంది. అదే సమయంలో వికలాంగులకు ఆరు వేలు నెలకు చెల్లిస్తోంది. దీర్ఘ కాల వ్యాధిగ్రస్తులకు అయి మంచాన పట్టిన వారికి నెలకు పదిహేను వేల రూపాయలు ఇస్తున్నారు. అంతే కాదు పక్షవాతంతో బాధపడేవారికి పదివేల రూపాయలు పెన్షన్ ఇస్తున్నారు. దాంతో ఈ పెన్షన్లలో బాగా భోగస్ లెక్కలు ఉన్నాయని అంటున్నారు. ఈ నేపథ్యంలో అసలు లెక్కను తేల్చే పనిలో ప్రభుత్వం పడింది. దీని కోసం ప్రత్యేక సర్వేతో ప్రత్యేక వైద్య బృందాలను కూడా రంగంలోకి దించుతున్నారు. అంతే కాదు రాష్ట్రవ్యాప్తంగా ఈసారి చాలా పకడ్బందీగా సర్వే జరుగుతుందని అంటున్నారు. ఆరు దశలుగా ఈ వికలాంగుల పెన్షన్ లబ్దిదారులకు వైద్య పరీక్షలు జరిపి అందులో అనర్హులు ఉంటే తొలగించాలని ప్రభుత్వం గట్టిగానే ఉంది. ఇక్కడ మరో విషయం కూడా ఉంది. చాలా మంది ఏపీలో ఉండకుండానే పెన్షన్ తీసుకుంటున్నారు. వారు ఇతర రాష్ట్రాలలో ఉన్నారు. అంతే కాదు ఇతర దేశాలలో కూడా ఉన్నారు. దాంతో వారిని గుర్తించి పెన్షన్ కట్ చేయాలని కూడా చూస్తున్నారు. మొత్తానికి కొత్తగా పెన్షన్ కోసం అర్హులు చాలా మంది ఉన్నారు. ముందు అనర్హులను బయటకు తీస్తే అర్హులకు అవకాశం ఉంటుందని అంటున్నారు. పెద్ద ఎత్తున ఫిర్యాదులు కూడా ఈ విషయంలో రావడంతో సీరియస్ గానే ఈ ప్రక్రియ సాగుతుందని అంటున్నారు.ం

## యంగ్ క్రికెటర్ నితీశ్ కుమార్ రెడ్డికి రూ.25 లక్షల చెక్ అందించిన సీఎం చంద్రబాబు



అమరావతి : ఇటీవల ఆస్ట్రేలియా పర్యటనలో తన ఆల్ రౌండ్ నైపుణ్యంతో అదరగొట్టిన ఆంధ్రా క్రికెటర్ నితీశ్ కుమార్ రెడ్డి నేడు సీఎం చంద్రబాబును కలిశాడు. తండ్రి ముత్యాలరెడ్డితో కలిసి నితీశ్ నేడు ఉండవల్లి వచ్చాడు. చంద్రబాబు చేతుల మీదుగా రూ.25 లక్షల చెక్ అందుకున్నాడు. ఆస్ట్రేలియా టూర్లో నితీశ్ కుమార్ రెడ్డి వీరోచితంగా ఆడి సెంచరీ నమోదు చేయడం తెలిసిందే. దాంతో ఆంధ్రా క్రికెట్ సంఘం (ఏసీఏ) అతడికి రూ.25 లక్షల నజరానా ప్రకటించింది. ఏసీఏ అధ్యక్షుడు, టీడీపీ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) నేడు సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఆ నజరానా చెక్ ను నితీశ్ కుమార్ రెడ్డికి అందించారు. దీనిపై సీఎం చంద్రబాబు సోషల్ మీడియాలో స్పందించారు. "విశేష ప్రతిభావంతుడైన యువ క్రికెటర్ మన నితీశ్ కుమార్ రెడ్డిని నేడు కలిశాను. తెలుగు సమాజం నుంచి వెలుగులు విరజిమ్ముతున్న నికార్సయిన ధ్రువతార నితీశ్. తన ఆట ద్వారా ప్రపంచ వేదికపై భారత్ కు గర్వకారణంలా నిలిచాడు. నితీశ్ కెరీర్ ను తీర్చిదిద్దడంలో మద్దతుగా నిలుస్తున్న అతడి తల్లిదండ్రులను అభినందించాను. రాబోయే సంవత్సరాల్లో మరిన్ని సెంచరీలు సాధించాలని, మరింత విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నాను" అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు. అంతేకాదు, నితీశ్ తనను కలిసిన ఫొటోలు కూడా పంచుకున్నారు.

## విశాఖ ఉక్కు పరిశ్రమకు కేంద్రం శుభవార్త... భారీ ప్యాకేజీకి ఆమోదం




అమరావతి : విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ చేస్తారంటూ జరుగుతున్న ప్రచారానికి కేంద్రం చెక్ పెట్టింది. నేడు విశాఖ స్టీల్ ప్లాంట్ కు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. నష్టాల్లో ఉన్న ఉక్కు పరిశ్రమను మళ్లీ నిలబెట్టేందుకు రూ.11,500 కోట్లతో భారీ ఉద్దీపన ప్యాకేజీకి ఆమోదం తెలిపింది ఇవాళ ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర క్యాబినెట్ ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకుంది. ఉక్కు పరిశ్రమకు సంబంధించి ఆపరేషనల్ పేమెంట్స్ కోసం ఈ ప్యాకేజీని వినియోగించనున్నారు. తాజా ఉద్దీపన ప్యాకేజీపై రేపు అధికారిక ప్రకటన వెలువడనుంది. కేంద్రం పెద్దలను కలిసిన ప్రతిసారి ఏపీ సీఎం చంద్రబాబు విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రస్తావన తెస్తూ, ప్లాంట్ ను గట్టెక్కించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇటీవల ప్రధాని మోదీ విశాఖ రాగా, ఆ సభలో విశాఖ ప్లాంట్ పై ప్రకటన చేస్తారని అందరూ భావించారు. అయితే, మోదీ సహా చంద్రబాబు, పవన్, లోకేశ్ ఎవరూ ఉక్కు పరిశ్రమపై మాట్లాడకపోవడంతో... ప్రైవేటీకరణ ఖాయమేనన్న వాదనలు వినిపించాయి. కానీ, చంద్రబాబు ప్రయత్నాలు ఫలించి కేంద్రం సానుకూల నిర్ణయంతో ఏపీ ప్రజలకు శుభవార్తను వినిపించింది.

## తెలంగాణలో ఒకేసారి నాలుగు పథకాలు అమలు.. ఫుల్ డిటైల్స్..

మొదటి పేజి తరువాయి






ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేయనుంది.. ఈ నేపథ్యంలో వీటికి సంబంధించి లబ్ధిదారుల జాబితా తయారీకి ప్రభుత్వం ఇవాళ్టి నుంచి ఫీల్డ్ సర్వే చేపట్టనుంది. ఈ మేరకు సీఎస్ శాంతికుమారి అధికారులను ఆదేశించారు. గురువారం నుంచి ఫీల్డ్ సర్వే తర్వాత.. ఈ నెల 21నుంచి 24 వరకు గ్రామసభలు, డేటా ఎంట్రీ చేయనున్నారు. ఈ డేటా ఆధారంగా తుది జాబితాకు మంత్రులు ఆమోదం తెలపనున్నారు.

రైతు భరోసా..

ఇక రైతు భరోసా కోసం అధికారులు క్షేత్రస్థాయిలో సన్నాహక చర్యలు ప్రారంభించారు. ఈ నెల 26న సాగుకు అనుకూల భూములకు మాత్రమే పెట్టుబడి సహాయం ఎకరానికి రూ.12 వేలను అందించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో దీనిపై అధికారులు సర్వేకు సిద్ధమయ్యారు. ఈనెల 20 వరకు సర్వే జరగనుంది. సర్వే అనంతరం సాగుకుయోగ్యం కాని భూముల లిస్ట్?ను గ్రామ పంచాయతీల్లో డిస్?ప్లే చేస్తారు. 21 నుంచి 25 వరకు గ్రామ సభలు నిర్వహించి ఆమోదం తీసుకుంటారు. జనవరి 26న రైతు భరోసా డబ్బులను అర్హులైన రైతుల ఖాతాలో జమ చేయనున్నారు.

కొత్త రేషన్ కార్డులు..

గణతంత్ర దినోత్సవం ఈ నెల 26 నుంచి పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఆహార భద్రత రేషన్ కార్డులు జారీ కానున్నాయి. కొత్త రేషన్ కార్డుల మంజూరుతోపాటు.. పాత రేషన్ కార్డులలో మార్పులు, చేర్పులు కూడా చేయనున్నారు. కేబినెట్ సబ్ కమిటీ సిఫారసులకు అనుగుణంగా రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరగనుంది. దరఖాస్తులను నిశితంగా పరిశీలించిన తర్వాత కుల గణన సర్వే ఆధారంగా రేషన్ కార్డులు లేని కుటుంబాల జాబితాను జిల్లా కలెక్టర్, కమిషనర్‌లకు క్షేత్రస్థాయి పరిశీలన నిమిత్తం పంపిస్తారు. అనంతరం గ్రామసభల్లో జాబితాను ప్రకటించనున్నారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం..

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద రైతు కూలీలకు ఏడాది 12 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని సైతం తెలంగాణ ప్రభుత్వం చేయనుంది.. ఇది కూడా జనవరి 26 నుంచి అమలు చేయనుంది..

ఇందిరమ్మ ఇళ్ల పథకం..

అలాగే.. ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సైతం ప్రారంభించనుంది.. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం ఇప్పటికే క్షేత్రస్థాయిలో సర్వే పూర్తయింది.. ఇళ్ల లబ్ధిదారులకు పలు విడతల్లో రూ.5లక్షలను ఇవ్వనుంది.

## మీకోసం నిరంతరం పోరాటం చేస్తా
## కార్యకర్తలే నా ఊపిరి...: నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి



వెంకటగిరి, నియోజకవర్గ ఇన్ఛార్జ్ వీసీ సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తానని వైఎస్ఆర్సిపి వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి భరోసా ఇచ్చారు. వెంకటగిరి పట్టణంలోని నేదురుమల్లి నివాసంలోనే ఎం జె ఆర్ భవనం లో వెంకటగిరి నియోజకవర్గ కార్యకర్తలతో సమీక్షించారు. అనంతరం నియోజకవర్గానికి చెందిన కొత్తగా బాధ్యతలు చేపట్టిన మండల కన్వీర్లలను ఘనంగా శాల్వా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా రామ్ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలను నట్టేట ముంచిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ప్రస్తుతం ఆరు నెలల పాలనలో కూటమి చేస్తున్న అరాచకాలు దౌర్జన్యాలకు ప్రజలే గుణపాఠం చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు ఉత్సాహాన్ని చూసి కూటమి ప్రభుత్వం తట్టుకోలేకపోతుందని తెలియజేశారు. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ హామీలను ఒక్కటి కూడా నెరవేర్చక పొగ తుంగలో తొక్కరన్నారు. కేవలం పింఛన్లు మాత్రమే పెంచి అర్హులైన వారిని కూడా తొలగిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. తప్పు చేసిన పోలీస్ రెవెన్యూ అధికారులను ఎవరిని వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు. తప్పు చేసిన అధికారులపై విని వెంటనే కేసులను కూడా పెట్టడం జరుగుతుందన్నారు. 2027 లోనే జెమిలి ఎన్నికలు ఉంటాయని ఎవరు అధైర్య పడద్దని రాబోయే ప్రభుత్వం వైఎస్ఆర్సిపి అని అన్నారు. కార్యకర్తలు సంక్షేమమే లక్ష్యంగా కృషి చేస్తానన్నారు. శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తా ఉంటే కూటమి ప్రభుత్వం నేతలు తనతో పాటు నియోజకవర్గంలోనే 11 మంది మీద కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. అలాగే వెంకటగిరి పట్టణం చెందిన వైఎస్ఆర్సిపి కార్యకర్త పేచీ రాజు పై అన్యాయంగా గంజాయి కేసు బనాయించి జైలు పాలు చేశారని తెలిపారు. వైఎస్ఆర్సిపి పాలన అంటే రెడ్ బుక్ పాలన కాదని మాది గుడ్ బుక్ పాలన అని వివరించారు. అందరి వెంట ఉండి ఏ సమస్యనైనా మీ వెంట ఉండి పోరాటం చేస్తామన్నారు. 175 నియోజకవర్గాల్లోని కార్యకర్తల ఉత్సాహం త్వరలో జగనన్న పార్లమెంట్ల వారీగా ప్రత్యేక సమావేశాలను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. తమ కార్యకర్తలు జోలికి వచ్చిన ఎవరినైనా వదిలి పెట్టేది లేదని మరోసారి వ్యాఖ్యానించారు. అనంతరం నియోజకవర్గ పరిధిలోని వైఎస్ఆర్సిపి కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు రామ్ కుమార్ రెడ్డి కి శాలువల పుష్పకృత్యాలతో శుభాకాంక్షలు తెలియజేశారు.

## నేడు తాడపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి యాడికి రాక



యాడికి జనవరి 16 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ (శుభోదయం న్యూస్ ): శుక్రవారం ఉదయం 10 గంటలకు యాడికి మండలం హాస్పిటల్ కాలనీలోని రాములు గుడి వద్ద తాడపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నారని మండల టిడిపి నాయకులు తెలిపారు. యాడికి పట్టణంలోని హాస్పిటల్ కాలనీ చౌడేశ్వరి కాలనీ చెన్నకేశవ స్వామి కాలనీ లాలిప్ప కాలనీ శ్రీరామ్ నగర్ కాలనీ ఎస్సీ కాలనీలో ప్రజలు మహిళలు అందరూ హాజరై తమ సమస్యలు ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి కి తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి యాడికి మండల అధికారులు తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని మండల కన్వీనర్ గోర్తి రుద్రమ నాయుడు తెలియజేశారు.

## యాడికి మే ఐ హెల్ప్ యు
## ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనాధ మహిళకు అంత్యక్రియలు





యాడికి జనవరి 16 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ (శుభోదయం న్యూస్): మండలంలోని మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వారు గురువారం అనాధ మహిళకు అంత్యక్రియలు నిర్వహించడం జరిగిందని యాడికి మే ఐ హెల్ప్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ బండారు బాలకృష్ణ తెలియజేశారు. వివరాల్లోకెళితే కొలిమిగుండ్ల మండలం బందార్లపల్లె గ్రామంలో ఇంటింటికి తిరిగి బిక్షమెత్తుకొని జీవిస్తున్న మహిళ ఊరి బయట బండల కోసం తీసిన గనుల గుంతలలో ప్రమాదవశాత్తు పడి బుధవారం మరణించడం జరిగింది. గురువారం ఉదయం గమనించిన స్థానికులు ప్రభుత్వ అధికారులకు సమాచారం ఇవ్వడం జరిగింది. బందార్లపల్లె వీఆర్వో రవితేజ యాడికిలోని మే హెల్ప్ యు ఫౌండేషన్ మరియు వేదుకపుర ఫౌండేషన్ సభ్యులకు అంత్యక్రియలు చేయవలసిందిగా కోరడం జరిగింది. విషయం తెలుసుకున్న ఫౌండేషన్ సభ్యులు యాడికి నుంచి బందార్ల పల్లె గ్రామానికి వెళ్లి మృతురాలికి అంత్యక్రియల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విఆర్వో రవితేజ,ఎ.ఎస్.ఐ గోవింద నాయక్ , సచివాలయ సిబ్బంది, యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు చందగాని ధ్రువ నారాయణ, సభ్యులు బడిగించల వేణు, సాయివరపు నాగరాజు, టి లక్ష్మీకాంతమ్మ పాల్గొనడం జరిగింది.

## గ్రామాల ను అభివృద్ధి చేయడమే టిడిపి ప్రభుత్వ ధ్యేయం...
## శాలివాహన ఫెడరేషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): రాష్ట్రంలోనే అన్ని గ్రామాల ను అభివృద్ధి చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధ్యేయమని టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ రాష్ట్ర కార్యదర్శి ,శాలివాహన ఫెడరేషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర అన్నారు. గురువారం ఉప్పర్లపల్లె గ్రామంలో స్థానిక టిడిపి నాయకులు ఏర్పాటుచేసిన టిడిపి కార్యకర్తల సమావేశం లో తుగ్గలి నాగేంద్ర మాట్లాడుతూ టిడిపి పార్టీ అధికారంలోకి వచ్చిన 8 నెలల లోనే రాష్ట్రంలోనే అన్ని గ్రామాలలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించడం జరిగిందన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా దెబ్బతిన్న రాష్ట్ర రహదారులు అన్నింటికీ మరమ్మత్ పనులు చేసి గుంతలను పూడ్చడం జరిగిందని తెలిపారు. ఎన్నికల హామీలలో భాగంగా ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ లు, వృద్యాప వితంతు పింఛన్లు రూ 4 వేలకు ,వికలాంగుల పింఛన్లు రూ 6 వేలు కు అనారోగ్యంతో ఉన్న వారికి పింఛన్లు రూ 15 వేలు కు పెంచడం జరిగిందన్నారు. అలాగే ఉచిత గ్యాస్ సిలిండర్లు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బోడబండ పకీరప్ప స్వామి ఆలయ ధర్మకర్త అప్పా వేణు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, విద్యా కమిటీ చైర్మన్ కంబగిరి, టిడిపి నాయకులు ప్రసాదు, మనోహర్, ఈశ్వరయ్య, విశ్వనాథ, అప్పా జగన్ మోహన్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పర్లపల్లిలో రసవత్తంగా సాగిన రాతిదూలం లాగుడు పోటీలు



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండలం పరిధిలోని ఉప్పర్ల పల్లె గ్రామంలో మౌలాలి స్వామి ఉరుసు సందర్భంగా గురువారం నిర్వహించిన రాతి దూలం లాగుడు పోటీలు రసంతంగా సాగాయి. ఈ పోటీలను శాలివాహన ఫెడరేషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, బోడబండ తిమ్మ గురుడు పకీరప్ప స్వామి ఆలయ కమిటీ చైర్మన్ అప్పా వేణు, పోస్ట్మాస్టర్ అప్పా వెంకటేష్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మౌలాలి స్వామి ఉరుసుకు వచ్చిన భక్తులకు బంధువులకు వినోదం కలిగించేందుకు గ్రామస్తులు చాలా చక్కగా రాతిదూలం లాగుడు పోటీలు నిర్వహించారని వారు పేర్కొన్నారు. అలాగే పాత సాంప్రదాయాలను మరవకుండా ఈ పోటీలు నిర్వహించడం ఎంతో సంతోషదాయకమని వారు పేర్కొన్నారు. ఈ పోటీలలో మొదటి విజేతైన వృషభ యజమానులకు రూ 30 వేలు నగదు ను స్థానిక పోస్ట్మాస్టర్ అప్పా వెంకటేష్ కుమారుడు అప్పా జగన్ మోహన్ రాయల్ , రెండవ విజేతకు రూ 20 వేలు ను పి. మనోహర్, కే. రంగముని వి. లాల్ స్వామి చిన్న జొన్నగిరి హనుమన్న లు, మూడో బహుమతి రూ 15 వేలు ను చిప్పగిరి వి. మహేష్ లు , నాలుగో బహుమతి రూ 10 వేలు ను ట్రాక్టర్ షేక్ హుస్సేన్ పీరా లు ఐదో బహుమతి రూ 5 వేలు ను జిగ్నే ప్రియాంక అందివ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ ధర్మకర్త సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు బీసీ వెంకటస్వామి, శ్రీనివాస్ గౌడ్, టిడిపి నాయకులు ప్రసాదు, ఈశ్వరయ్య, విశ్వనాథ ,విద్యా కమిటీ చైర్మన్ కంబగిరి, వీఆర్ఏ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సీనియర్ నాయకుడు పి. జయరాం చౌదరి మృతి..





తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండలం పరిధిలోనే రాతన గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు పి. జయరాం చౌదరి (75) అనారోగ్యంతో మృతి చెందారు. జయరాం చౌదరి తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీలో ఉంటూ పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. ప్రస్తుతం ఆయన కుమారుడు కృష్ణమూర్తి చౌదరి పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు తుగ్గలి నాగేంద్ర, బత్తిన వెంకట రాముడు, మనోహర్ చౌదరి, రాతన పి. శ్రీధర్ చౌదరి, టిడిపి మండల కన్వీనర్ తిరుపాల్ నాయుడు, ఉపాధ్యక్షులు వెంకట్రామ చౌదరి, టిడిపి మహిళా అధ్యక్షురాలు వీరమ్మ, వైయస్సార్ సిపి నాయకులు ఆర్ వి మోహన్ రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రాజప్ప, సర్పంచు అన్వర్, తదితరులు జయరాం చౌదరి మృతి దేహం పై నివాళులు అర్పించారు. అనంతరం అంత్యక్రియలు గ్రామంలో నిర్వహించారు.

## ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో
## ఘనంగా వేమయ్య యాదవ్ జన్మదిన వేడుకలు



తనకల్లు, మండల రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్) : తనకల్లు ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ సిపిఐ సత్యసాయి జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ గారి జన్మదిన సందర్భంగా తనకల్లు మండలం రైతు సంఘం నాయకులు కేక్ కట్ చేసి ఆనందం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మండల అధ్యక్ష కార్యదర్శి చౌడప్ప యాదవ్ ఇక్బాల్ మాట్లాడుతూ మాట్లాడుతూ యువతకు ఆదర్శంగా వేమయ్య అన్నగారు అడుగులు వేస్తున్నారు ఆయన విద్యార్థి దశ నుండి అలుపెరుగని పోరాటాలు చేస్తూ ప్రజా సంఘాలను ప్రోత్సహిస్తూ కార్మిక కర్షక పేద నిరుపేద వర్గాల కోసం నిరంతరం శ్రమిస్తూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దశగా ఎన్నో పోరాటాలు చేస్తున్నారు గూడు లేని నిరుపేదల కోసం అనేక నిర్భయాలకు జైలు జీవితం కూడా గడిపారు అంతేకాకుండా గత పరిపాలనలో కరోనా సమయంలో పేదలకు సరైన వైద్యం లేదని అధికారులను నిలదీసినందుకు అక్రమ కేసులు బనాయించి జైలు జీవితం గడిపారు ఎంతటి మహానుభావుల్లో బాటలో నడవడం మాకెంతో సంతోషంగా ఉందని పేదల కోసం ఆయన బాటలో మా ఊపిరి ఉన్నంతవరకు పయనిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి ఇక్బాల్ అధ్యక్షులు చౌడప్ప యాదవ్ నాయకులు శ్రీనివాసులు వెంకటేష్ రామప్ప తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# కావలెను

ప్రముఖ సోలార్ పవర్ సిస్టమ్స్ సిసి కెమెరా కంపెనీ లో పనిచేయుట కు టెలీ కాలర్స్-2, మార్కెటింగ్ మేనేజర్-1, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్-5, కంప్యూటర్ ఆపరేటర్లు -5 సిబ్బంది కావలెను. అర్హత, అనుభవాన్ని బట్టి జీతభత్యాలు నిర్ణయించబడుతుంది. ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించండి:7075943797

## చిన్నదోర్నాల, జమ్మిదోర్నాల గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం




దోర్నాల, మండల రిపోర్టర్ ఆవులయ్య, (శుభోదయం న్యూస్) : ప్రకాశం జిల్లా, దోర్నాల మండలం లోని చిన్నదోర్నాల, మరియు జమ్మిదోర్నాల గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది. కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ పాల్గొని గ్రామం లో సాగు చేసిన మినుము, జొన్న పంటలను సందర్శించి మినుము పంటలో




బూడిద తెగులు నివారణకు వెటబుల్ సల్ఫేర్ 3గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలనీ రైతులకు చెప్పడము జరిగింది. అలాగే కాయ తోలుచు పురుగు నివారణకు ఏ500 లీటర్లు నీటిలో కలిపి పిచికారీ చేయాలనీ రైతులకు తెలియజేసారు. వ్యవసాయ శాఖ ద్వారా అమలు అవుతున్న ఈ పంట నమోదు పథకం, సున్నా వడ్డీ పంట రుణాలు, మొదలగు పథకాల గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి . చైతన్య కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు రాజేంద్ర ప్రసాద్ సిబ్బంది,మరియు చిన్న దోర్నాల , జమ్మి దోర్నాల, రైతులు పాల్గొన్నారు.

## వాకా వారి వివాహ వేడుకలో
## పాల్గొన్న డాక్టర్ ఉగ్ర, పిడుగు, వాయినేని



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్):ప్రముఖ పారిశ్రామికవేత్త వాకా సత్యనారాయణ కుమారుని వివాహ రిసెప్షన్ సిఎస్ పురం మండలంలోని వెంగనగుంటలో వైభవంగా నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపిన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, టిడిపి నాయకులు గ్రామ వార్డు సభ్యులు పిడుగు శ్రీనివాసులు, టిడిపి నాయకులు వాయినేని రాఘవ. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## టిడిపి శాశ్వత సభ్యత్వం
## స్వీకరించిన పోలు బోయిన శ్రీకాంత్ యాదవ్
### శ్రీకాంత్ ను అభినందించిన కాకర్ల, చంద్ర




ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్) : (వరికుంటపాడు): ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండల టిడిపి సీనియర్ రాజకీయ నాయకులు, కనియంపాడు టిడిపి నాయకులు పోలుబోయిన శ్రీకాంత్ యాదవ్. ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో లక్ష రూపాయలు చెల్లించి టిడిపి శాశ్వత సభ్యత్వం స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా టిడిపి సభ్యత్వ నమోదు భారీ స్థాయిలో నమోదు కావడం జరిగిందని అలాగే శాశ్వత సభ్యత్వాలు కూడా అదే స్థాయిలో జరుగుతున్నట్లు అన్నారు. శాశ్వత సభ్యత్వం స్వీకరించిన టిడిపి నాయకులు శ్రీకాంత్ ను కాకర్ల సురేష్, చంద్ర మధుసూదన్ రావు లు అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రావెళ్ళ నాగేంద్ర, టిడిపి యువ నాయకులు అరవ రవీంద్ర యాదవ్ పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# బీజేపీ పెద్దల మదిలో మెగా స్టార్ చిరంజీవి

## చిరంజీవిని ఆకర్షిస్తున్న కమలం పువ్వు?

అమరావతి (శుభోదయం న్యూస్) : రావడం కొంచెం ఆలస్యమైనా రావడం మాత్రం పక్క అంటూ రాజకీయా ల్లోకొచ్చేశారు. అభిమానులే నాకున్న పెట్టుబడి అంటూ ప్రజాజీవితంలో ఎంట్రీ ఇచ్చారు. కానీ.. అంతే స్పీడుగా వెనక్కెళ్లి పోయారు. మెగాస్టార్ చిరంజీవి,అదంతా గతం. ఆ తర్వాత చిరంజీవికీ.. రాజకీయాలకు బంధం తెగిపోయింది. సినిమాలే నా ఫస్ట్ ప్రయారిటీ అంటూ ముందుకు వెళ్తున్న చిరం జీవి.. సెకండ్ ప్రయారిటీ ఫలానా అని చెప్పకుండా అభిమానుల కోరికలను ఆశల పల్లకీలోనే వదిలేశారు.సినిమాల్లోకి ఎలా ఐతే రీఎంట్రీ ఇచ్చి సెకండ్ ఇన్నింగ్స్ జోరుగా మొదలు పెట్టారో.. రాజకీయాల్లో కూడా అదే సీన్ రిపీటౌతుందని, బాస్ ఈజ్ బ్యాక్ ఔతారనేది సగటు మెగాస్టార్ అభిమాని చిరు కోరికగానే ఉంది. మెగా అభిమానుల్లో ఉన్న ఈ యాస్పిరేషన్లని కొన్ని పార్టీలు సీరియస్‌గా తీసుకుని చిరంజీవి చరిష్మాకు గాలం వేస్తూనే ఉన్నాయి. కాషాయం పార్టీ ఐతే.. మెగా ఫ్యామిలీ మూమెంట్స్‌ని ఓరకంట కనిపెడుతూనే ఉంది. మెగా ఫ్యామిలీ అంటే తొమ్మిది మంది హీరోల బలమైన కూటమి. అందులో పవన్ కల్యాణ్‌కుండే ఫ్యాన్‌బేస్ ఇప్పటికే పరోక్షంగా బీజేపీ కనుసన్నల్లోనే ఉంది. ఏపీలో బీజేపీతో కలిసి కూటమి కట్టి పవర్లోకొచ్చిన పవన్‌కల్యాణ్%ా% ఆ తర్వాత ప్రధాని మోదీకి బాగా దగ్గరివాడయ్యాడు.డిప్యూటీ సీఎంగా పవన్‌కల్యాణ్ వేసే అడుగులన్నీ బీజేపీ భావజాలానికి సింకవడం.. ఆయనిచ్చే సనాతన సౌండ్ బీజేపీ థియరీకి కోరస్‌గా అనిపించడం.. ఈ పరిణామాలన్నిటినీ ఢిల్లీ కమలనాథులు సైతం ఆసక్తిగా గమనిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పవన్‌కల్యాణ్ వ్యూహాత్మక పైచేయి సాధిస్తున్నారన్న విశ్లేషణలు కూడా బీజేపీ నోట్లో నీళ్లూరేలా చేస్తోంది. రేపటిరోజున పవన్ మనోడే అనే ధీమా వచ్చేసింది గనుక.. ఇదే గ్యాప్‌లో మెగా ఫ్యామిలీని పూర్తిగా క్యాప్చ ర్ చేయడానికి పూనుకున్న ట్టుంది కమలం పార్టీ.ఇటీవల ఢిల్లీలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఇంట జరిగిన సంక్రాంతి వేడుకల్లో మోదీ ప్లస్ చిరంజీవి.. వీళ్లిద్దరి కాంబినేషనే సెంటరాఫ్ ఎట్రాక్షన్‌గా మారింది. ప్రధాని హొదాలో చీఫ్ గెస్ట్‌గా పాల్గొన్న మోదీ.. అదే సందర్భంలో మెగాస్టార్ తో సమానంగా కలిసి నడవ డం ఆసక్తికరంగా మారింది. వీళ్లిద్దరి మధ్య ఇంత సాన్ని హిత్యం ఎక్కడిది.. సమ్ థింగ్ సమ్‌థింగ్ అంటూ గుసగుసలు కూడా వినిపించాయి. ఇక్కడే కాదు.. మెగా ఫ్యామిలీ మోదీ గుడ్‌లుక్స్ లో ఉందని చెప్పడానికి సాక్ష్యాలుగా ఫ్లాష్‌బ్యాక్‌లో బోలెడన్ని దృశ్యాలు. అయోధ్యలో మోదీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రామ్‌లల్లా ప్రతిష్టాపన సందర్భంగా స్పెషల్ ఇన్‌వైటీగా హాజరయ్యారు మెగాస్టార్ చిరంజీవి. మూ డేళ్ల కిందట నర్సాపురంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 125వ జయంతి వేడుకలు జరిగా యి. ముఖ్య అతిథిగా ప్రధా ని మోదీ హాజరయ్యారు. అదే వేదికపై ప్రత్యేక ఆహ్వానితుడిగా మెరిశారు మెగాస్టార్ చిరంజీవి.ప్రధాని నరేంద్ర మోదీతో పాటు మిగతా బీజేపీ పెద్దలు సైతం ఇప్పటికీ మెగా టచ్ కంటిన్యూ చేస్తున్నారు. ఏడాది కిందట తెలంగాణ ఎన్నికల సమయంలో హెూమ్ మంత్రి అమిత్‌షా హైదరాబాద్ వచ్చినప్పు డు.. చిరంజీవి, రాంచరణ్ కలిసి ఆయనతో ప్రత్యేకం గా భేటీ అయ్యారు. ఎజెండా ఏంటన్నది ఇప్ప టికీ మిస్టరీనే. అంతకు ముందు ట్రిపులార్ పాటకు ఆస్కార్ అవార్డ్ వచ్చిన సమయంలో చిరంజీవి ఫ్యామిలీతో ఢిల్లీలో అమిత్ షా భేటీ అయ్యారు. అభినందనలు మాత్రమేనా మిగతా మంతనాలేమైనా జరిగాయా? అనే చర్చ అప్పట్లో తెలుగు పొలిటికల్ సర్కిల్స్‌ని వేడెక్కించింది. ఏపీ డిప్యూటీ సీఎంగా పవన్ కల్యాణ్ ప్రమాణ స్వీకార ఘట్టంలో మోదీ చేసిన మెగా ఫీట్స్ అందరి దృష్టిని ఆకర్షించాయి.



## విజేతలకు బహుమతులు అందజేసిన ఆకుపాటి




ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం సిఎస్ పురం లో జరిగిన కే ఎస్ రాయల్ మరియు ఎస్ వి ప్రసాద్ మెగా క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన టీం సభ్యులకు బహుమతులు అందజేసి, అభినందించిన ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ, డాక్టర్ ఆకుపాటి వెంకటేష్. ఈ కార్యక్రమంలో నీరు కట్టు నాయబ్ రసూల్, పుప్పాల రామ్మూర్తి, టి మాల్యాద్రి రెడ్డి, తోట చిన్న పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ లో, అయిన ముక్కుల గ్రామ టీము ఘన విజయం



ప్రకాశం జిల్లా, (శుభోదయం న్యూస్) : పెద్ద దోర్నాల మండలం, ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరుగుతున్న వైయస్సార్ క్రికెట్ టోర్నమెంట్ లో గురువారం జరిగిన రెండవ రౌండ్, నాలుగో బ్యాచ్ లో పెద్దారవీడు మండలం, తోకపల్లె టీం మొదటి బ్యాటింగ్ చేసి 45 పరుగులు చేయగా, పెద్ద దోర్నాల మండలం అయిన ముక్కుల గ్రామం వైయస్సార్ టీం అద్భుతమైన బ్యాటింగ్ ద్వారా 6 ఓవర్లలో 45 స్కోరును సాధించి ఘనవిజయం సాధించారు. ఈ సందర్భంగా ఎర్రగొండపాలెం నియోజకవర్గం ఎమ్మెల్యే తాటిపర్తి.చంద్రశేఖర్ కు, పెద్ద దోర్నాల మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు గంట. వెంకట రమణారెడ్డి లకు అయిన ముక్కుల వైయస్సార్ టీం, కృతజ్ఞతలు తెలిపారు.

## పాకల బీచ్ లో ముగ్గురు మృతి, ఒకరు గల్లంతైన ఘటన పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి డా. డోలా కందుకూరు ఏరియా ఆసుపత్రిలో మృతదేహాలకు నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చిన మంత్రి



సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్):సింగరాయకొండ మండలం పాకల బీచ్ లో గురువారం నాడు ముగ్గురు మృతి, ఒకరు గల్లంతయిన ఘటన పట్ల రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల



వీరాంజనేయస్వామి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సంఘటన గురించి తెలుసుకున్న మంత్రి హుటాహుటిన రెవిన్యూ అధికారులతో కలిసి సంఘటన స్థలానికి వెళ్ళారు. బీచ్ దగ్గరే ఉండి గల్లంతయిన మరో వ్యక్తి కోసం గాలింపు చర్యలను మంత్రి, జిల్లా ఎస్పీ పర్యవేక్షించారు. అనంతరం కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని మృతదేహాలకు నివాళి అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ..బీచ్ లో ముగ్గురు మృతి చెందడం దురదృష్టకరమన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని, ప్రజలు కూడా బీచ్ ల దగ్గర అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. మృతదేహాలను పరిశీలించిన వారిలో మంత్రితోపాటు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కూడా ఉన్నారు.

## ఘనంగా సంక్రాతి క్రికెట్ పోటీలు




ఒంగోలు, (శుభోదయం న్యూస్) : సంక్రాంతి క్రికెట్ కప్పు 2025....సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవమురళీకృష్ణ ఆధ్వర్యంలో ఒంగోలు డి ఆర్ ఆర్ ఎం ఎం హై స్కూల్ ఆవరణలో సంక్రాంతి సందర్భంగా ఈనెల 12వ తేదీ నుంచి 16వ తేదీ వరకు క్రికెట్ పోటీలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బహుమతి ప్రధాన సభలో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదిహేను సంవత్సరాల నుంచి సంక్రాంతి సందర్భంగా ఆటల పోటీలు నిర్వహించి యువతను ఐక్యం చేయడం మంచి కార్యక్రమం తెలిపారు. మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ క్రీడలకు మా వంతు ప్రోత్సాహం ఉంటుందని తెలిపారు పోటీలు చిక్కాల కిరణ్ కుమార్ బండిమహేంద్రల ఆధ్వర్యంలో జరిగాయి. క్రికెట్ పోటీలలో సీనియర్స్ 24 జట్లు జూనియర్స్ 8 జట్లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు ట్రస్టు గౌరవ సభ్యులు మండవ సుబ్బారావు సింగరాజు రాంబాబు అసిస్టు డిప్యూటీ డైరెక్టర్ వడ్డెంపూడి సుజాత రావు సిటిజన్ ఫోరం అధ్యక్షులు కొల్లా మధు. వేదవతి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాలకి ఆర్థిక సాయం



మోత్కూర్ మండల రిపోర్టర్ పబ్బు ప్రవీణ్ (శుభోదయం న్యూస్) : యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామానికి చెందిన గుంటి పురుషోత్తం (55) మరణించడం జరిగింది, వారి పార్థివ దేహానికి నివాళులర్పించి దహన సంస్కారాల నిమిత్తం 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి గారు. వారి వెంట మాజీ సర్పంచ్ ఎలుగు శోభ సోమయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు బండి వెంకటేష్, రైతుబంధు మాజీ కోఆర్డినేటర్ ఎలుగు సత్తయ్య, సింగిల్ విండో డైరెక్టర్ దేవసరి రాములు,పనస రాములు, గుండు యాదయ్య, ఎలుగు ఐలయ్య, ముక్కెర్ల సోమయ్య, కొంపెల్లి రవి, వెంకట్ నర్సు, ముక్కెర్ల అశోక్, నోముల సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సూదిని జైపాల్ రెడ్డి జయంతి వేడుకలు



మోత్కూర్, మండల రిపోర్టర్పబ్బు ప్రవీణ్ (శుభోదయం న్యూస్): మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండుగోని రామచంద్ర గౌడ్ ఆధ్వర్యంలో ఉత్తమ పార్లమెంటరీ అవార్డు గ్రహీత కేంద్ర మాజీ మంత్రివర్యులు క్రీ.శే సూదిని జైపాల్ రెడ్డి గారి జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి దేశానికి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు గుర్తు చేసుకుంటూ నివాళులర్పించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఓటమి ఎరుగని నేతగా రాజకీయ నైతిక విలువలకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన జయపాల్ రెడ్డి గారి జీవితం స్ఫూర్తిదాయకమని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గుర్రం లక్ష్మీ నరసింహ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ పేలంపుడి వెంకటేశ్వర్లు చౌదరి, అవిశెట్టి అవిలిమల్లు, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, పల్లపు సమ్మయ్య బాలెంల మధు, యూత్ కాంగ్రెస్ నాయకులు బండారు వెంకటరెడ్డి,అమీర్,మున్నీర్,జంగా వెంకటయ్య,సత్యనారాయణ, యాదయ్య, చందు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే ప్రక్రియ పరిశీలించిన పెద్దపెల్లి జిల్లా అదనపు కలెక్టర్ నగరపాలక సంస్థ కమిషనర్ జె.అరుణ శ్రీ



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్) ఇందిరమ్మ ఇండ్ల ధరఖాస్తుదారుల సర్వే ప్రక్రియ సూపర్ చెక్ చేయడంతో పాటు కొత్త ఆహార భద్రతా కార్డుల జారీ కై క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్న వెరిఫికేషన్ తీరును పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ పరిశీలించారు. నగర పాలక సంస్థ అధికారులతో కలిసి గురువారం 38 వ డివిజన్ ఇందిరా నగర్ లో పర్యటించారు. క్షేత్ర స్థాయిలో సర్వే ప్రక్రియ పూర్తి చేసి ఈ నెల 21 , 22 , 23 తేదీలలో రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని యాభై డివిజన్ లలో నిర్వహి%శీ%చనున్న వార్డు సభల్లో లబ్దిదారుల జాబితా ప్రదర్శించి ఆయా పథకాల అర్హుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా అదనపు కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ రాయలింగు , రెవెన్యూ సూపరింటెండెంట్ ఆంజనేయులు , రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ రావు తదితరులు ఉన్నారు.

## గోదావరిఖనిలోని గోదావరి ఒడ్డున గల హిందూ స్మశాన వాటిక సుందరీకరణ

### మున్సిపల్ సింగరేణి అధికారులకు సూచన చేసిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి,(శుభోదయం న్యూస్): గోదావరిఖనిలోని గోదావరి ఒడ్డున గల హిందూ స్మశాన వాటిక సుందరీకరణలో భాగంగా గురువారం ఉదయం హైదారాబాద్ జూబ్లీ హిల్స్ లోని మహా ప్రస్థానాన్ని సందర్శించి,రామగుండం మున్సిపల్, సింగరేణి అధికారులకు అవసరమగు సూచనలు



సూచించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గారు.ఎమ్మెల్యే గారి వెంట కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళిస్వామి,నాయకులు దీటి బాలరాజు,రామగుండం కార్పోరేషన్,సింగరేణి అధికారులు,మరియు కాంట్రాక్టర్ విశ్వతేజ లతో పాటు తదితరులున్నారు.

## నిరుపేద విద్యార్థికి అండగా వి. హెచ్. ఆర్ ఫౌండేషన్




రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి,(శుభోదయం న్యూస్) : రామగుండం నియోజకవర్గం 14వ డివిజన్ పరిధిలోని చైతన్యపురి కాలనీ కి చెందిన తప్పెట్ల సౌజన్య అనే విద్యార్థి తల్లి అయిన తప్పెట్ల కమల అకస్మాత్తుగా అనారోగ్యంతో మరణించారు, అలాగే గత కొంతకాలంగా సౌజన్య తండ్రి కిడ్నీ వ్యాధితో బాధపడుతూ వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో దయాలసిస్ చికిత్సను పొందుతున్నాడు, పీజీ విద్యను పూర్తి చేసిన సౌజన్య న్యాయవాద ప్రవేశ పరీక్ష రాసి ఉస్మానియా యూనివర్సిటీలో సీటు సంపాదించింది, కానీ ఆ విద్యార్థి కుటుంబ పరిస్థితుల నేపథ్యంలో అనారోగ్యంతో మంచన పడ్డ తండ్రి, పరిస్థితి చూసి, కోలాట కళాబృందంలో ప్రదర్శనలు ఇస్తూ వచ్చిన మొత్తంతో ఎంతో కష్టపడి చదివి లాసెట్ లో మంచి ర్యాంకు సంపాదించింది, సీటు పొందిన కూడా కళాశాలకు వెళ్ళి జాయిన్ అవ్వలేక పోయింది,ఇటీవల తన తల్లి అర్ధాంతరంగా అనారోగ్య రీత్యా మరణించింది , అదేవిదంగా సరిగా నడవ లేని స్థితిలో ఉన్న తమ్ముడు ఇలా కుటుంబంలోని ప్రతి ఒక్కరి పరిస్థితి దయనీయంగా మారింది. ప్రస్తుతం ఆ కుటుంబ పెద్ద అనారోగ్యంతో మంచాన పడడం పోషించే తల్లి అకస్మాత్తుగా అనారోగ్యంతో మరణించడంతో, ఇద్దరు చిన్నారులు అనాధలుగా మిగిలారు, కోలాట కళాబృందం సభ్యులు వి హెచ్ ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ హరీష్ రెడ్డి కి ఆ కుటుంబ పరిస్థితిని వివరించగానే వెంటనే స్పందించి, సౌజన్య తల్లి పెద్దకర్మకు 50 కిలోల బియ్యం తో ఆర్థిక సాయం వెంటనే అందించాలని, అలాగే ఆ చిన్నారి కి భవిష్యత్తులో ఎలాంటి అవసరం వచ్చిన ముందుండాలని ఫౌండేషన్ సభ్యులకు తెలిపారు, వారి ఆదేశంతో వి హెచ్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి వారికిబియ్యాన్ని,7000రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో విహెచ్ఆర్ ఫౌండేషన్ సభ్యులు,బిఆర్ఎస్ నాయకులు, కోలాట కళాబృందం కళాకారులు, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

## 13 మంది ఏఎస్ఐ లకు ఎస్ఐలుగా పదోన్నతి..



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి,(శుభోదయం న్యూస్) రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి లో ఏఎస్ఐ గా పనిచేస్తూ ఎస్ఐ గా పదోన్నతి పొందిన 13 మంది అధికారులకు రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ శ్రీనివాస్ వారి కార్యాలయంలో అభినందింఛి వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు.

# పరిమళించిన మానవత్వం..!

## బాధిత కుటుంబానికి శ్రీ సీతారామ సేవా సమితి సభ్యుల చేయూత 50కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు, బాడి మసాజ్ మిషన్ పంపిణీ




గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్) కన్నవారు, అయినవారు.. తోబుట్టువులు.. రక్తసంబంధీకులు అనే బంధాల బంధాలను తెంచేస్తూ మంచితనాన్ని మంటగలుపుతున్న ప్రస్తుత సమాజంలోనూ... మానవత్వం ఎక్కడో ఓ చోట పరిమళిస్తూనే ఉన్నది.అందుకు పూటగడవని స్థితిలో మంచానికే పరిమితమైన ఓ బాధితుని కుటుంబానికి చేయూతనిచ్చిన పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని ఎన్టీపీసీకి చెందిన శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులే నిదర్శనం.మంచిర్యాల జిల్లా మందమర్రి లోని రామ కాలనీ లో నివాసం ఉంటున్న మల్లేష్ అనే నిరుపేద వ్యక్తి భార్యా, ముగ్గురు పిల్లలతో కలిసి నివసిస్తున్నాడు. ఐదు నెలల క్రితం ఆక్సిడెంట్ కావడంతో, స్పైనల్ కార్డు ఆపరేషన్ జరిగింది. ఆపరేషన్ కోసం కుటుంబం లక్షల్లో ఖర్చు చేశారు. దీంతో మల్లేష్ కుటుంబం చిన్నాభిన్నమయ్యింది. చేతిలో చిల్లగవ్వ లేక ప్రస్తుతం కుటుంబం పూటగడవని పరిస్థితిలో ఉంది. మరోవైపు చికిత్స కోసం డబ్బులు లేకపోవడంతో మల్లేష్, మంచానికే పరిమితమయ్యాడు. విషయం తెలుసుకున్న ఎన్టిపిసిలోని శ్రీ సీతారామ సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ స్పందించి, దాతలు సహాయాన్ని కోరుతూ సోషల్ మీడియాలో బాధితుని ధీనగాథను పోస్ట్ చేశారు. దీంతో స్పందించిన కొందరు దాతలు ముందుకు వచ్చారు. దాతలు అందించిన విరాళాలతో 50 కిలోల బియ్యం, రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులతోపాటు బాధితుని మెడకు మేసేజ్ చేయడానికి అవసరమైన బాడి మసాజ్ యంత్రాన్ని చంద్రకళ సమకూర్చారు. గురువారం బాధితున్ని నేరుగా మందమర్రిలోని వారి నివాసానికి గోలివాడ చంద్రకళ, సభ్యులు కంది సుజాత, కొండు రమాదేవి తదితరులు కలుసుకొని పరామర్శించారు. అనంతరం నిత్వాసర సరుకులు,బియ్యంతోపాటు మసాజ్ యంత్రాన్ని కుటుంబానికి అందజేశారు. స్పందించిన దాతలు, సహకరించిన గ్రూప్ సభ్యులకు గోలివాడ చంద్రకళ కృతజ్ఞతలు తెలిపారు. మల్లేష్ కుటుంబాన్ని ఆదుకోవడానికి దాతలు ముందుకు రావాలని ఈ సందర్భంగా చంద్రకళ కోరారు.

## ఇరుముడితో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర సభ్యుడు శబరిమలకు బయలుదేరిన జనగామ తిరుపతి



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్) గోదావరిఖని అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర సభ్యుడు జనగామ తిరుపతి శ్రీఅయ్యప్ప స్వామి వారి మండలకాల దీక్ష ముగించుకొని బుధవారం రాత్రి వైకుంతపురం హరి హర దేవాలయం నుండి శబరిమలకు ఇరుముడితో బయలుదేరారు. కఠోరమైన నియమ నిష్టలతో, భక్తి శ్రద్దలతో స్వామి శరణం అయ్యప్ప శరణం, స్వామియే శరణం అయ్యప్ప అనే దివ్య మంత్రాన్ని నిరంతరం జపిస్తు స్వామి వారి సన్నిధిలో ఈ మండల కాలాన్ని




గడిపినట్లు జనగామ తిరుపతి తెలిపారు. ఈ మేరకు టౌన్ షిప్ శ్రీ అయ్యప్ప దేవాలయం ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ రాంపల్లి వామన శర్మ గారు ఇరుముడి కట్టారు. పేటతుల్లి ఆడుతు శోబాయాత్రగా బయలు దేరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ సభ్యులు చల్లా రవీందర్ రెడ్డి, గురు స్వాములు తుమ్మ సురేష్, పర్స రామస్వామి, వడ్డేపల్లి దినేష్, పి సంపత్ రావు, క్రాంతి స్వామి, భరత్ స్వామి పాల్గొన్నారు. దుర్గా మాత ఆలయ అర్చకులు రాజ నరేంద్ర శర్మ గారు , శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం అర్చకులు వాణమామలై రామాచార్యులు గారు , పూజారులు తిరువరంగం భరద్వాజ్ , వంశీ కృష్ణమా చార్యులు, జయేంద్ర సరస్వతి, గంగాధర శర్మ గార్లు ఆశీర్వచనాలు ఇచ్చి సాగనంపారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




వలిగొండ, మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని శివ సాయి ఫంక్షన్ హాల్ లో బుధవారం లయోలా పబ్లిక్ స్కూల్లో చదివిన 2003%ఽ%2004 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఘనంగా ఇరవై సంవత్సరాల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఒకరినొకరు పలకరించుకొని సంతోషం వ్యక్తం చేశారు,అంతేకాకుండా తోటి మిత్రులకు సాధకబాధకలో తోడుంటామని బుధవారం రోజున అందరం పాల్గొని పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండి వారి హక్కులకై ఉద్యమించాలి





వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): మహిళలు అన్ని రంగాల్లో ముందుండి వారి హక్కుల సాధనకై ఉద్యమించాలని చెర్క జగన్నాథం మెమోరియల్ ట్రస్టు చైర్మన్ పబ్బు నారాయణ,డి వై ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కవిడె సురేష్ లు అన్నారు,బుధవారం మండల పరిధిలోని గోకారం గ్రామంలో జగన్నాథం మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఎస్ ఎఫ్ ఐ,డి వై ఎఫ్ ఐ నిర్వహణలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా నారాయణ,సురేష్ లు మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలను వంట ఇంటికె పరిమితం చేస్తూ మహిళ అంటే ఇంట్లోనే ఉండే మనిషిగా చూస్తున్నారని ఇది సరైంది కాదని అన్ని రంగాల్లో ముందుకు సాగాలనిఅన్నారు,దేశంలో ప్రతి నిమిషానికి పన్నెండు మంది పైన అత్యాచారాలు,దాడులుజరుగుతున్నాయని వీటిని పాలక ప్రభుత్వాలు అరికట్టాలని వారు అన్నారు,భవిష్యత్లో ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు,అనంతరం ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలందరికీ బహుమతులు ప్రదానోత్సవం చేశారు. ఇందులో మొదటి బహుమతి చెర్క భవానీ,రెండవ బహుమతి రావుల మనస్విని,మూడవ బహుమతి దేశపాక లావణ్యలు సాధించారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మద్దెల రాజయ్య,చెర్క వెంకటేశం,తుర్కపల్లి సురేందర్,పబ్బు యాదగిరి,దేశపాక బాబు,నారి జంగయ్య,తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బీజేపీ నాయకులు



మోత్కూర్ మండల రిపోర్టర్పబ్బు ప్రవీణ్ (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం దతప్పగూడెం గ్రామానికి చెందిన బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గుంటి సతీష్ తండ్రి గుంటి పురుషోత్తం రాత్రి గుండె పోటుతో ఆకస్మిక మరణం చెందారు. ఈ సందర్భంగా వారి పార్థివ దేహానికి నివాళు లు అర్పించి.. వారి కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని మనోధైర్యం కల్పించి తక్షణమే అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేసిన రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జి కడియం రామచంద్రయ్య గారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ అధికార ప్రతినిధి నిట్టు శ్రీశైలం,మోత్కూర్ మండల అధ్యక్షులు మధుసూదన్ యాదవ్, జిల్లా నాయకులు జితేందర్ రెడ్డి ,మాజీ పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య, గొర్ల నరేందర్,కంచర్ల మంజుల సోమిరెడ్డి, బూత్ అధ్యక్షులు ముక్కామల గణేష్,తీగల శ్రీధర్ గౌడ్, ముక్కామల మహేష్,కందికట్ల అజయ్, నల్లబోలు వెంకటేష్ ,వల్లపు మల్లేష్ యాదవ్,కడమంచి సైదులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘోర ప్రమాదం.. నలుగురు దుర్మరణం



మోత్కూరు మండల రిపోర్టర్పబ్బు ప్రవీణ్ (శుభోదయం న్యూస్): మహారాష్ట్రలోని షిరిడీ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందగా.. 8 మందికి తీవ్ర గాయాలయ్యాయి. షిరిడీ పర్యటనకు వెళ్తుండగా ప్రమాదం జరిగినట్లు సమాచారం. మృతులను తెలంగాణలోని యాదాద్రిభువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొండగడపకు చెందిన ప్రేమలత(59), వైద్విక్ నందన్(6 నెలలు), అక్షిత(20), ప్రసన్న లక్ష్మీ(45)లుగా గుర్తించారు.

## బెజ్జూర్ మండల పల్లెల్లో వాహనదారులకు అవగాహన కల్పించిన, ఎస్సై కొట్టే ప్రవీణ్ కుమార్

ఆసిఫాబాద్::కొమురంభీం (అసిఫాబాద్) జిల్లా బెజ్జూర్ మండల ఎస్సై కొట్టే ప్రవీణ్ కుమార్, మండలంలో గల వివిధ గ్రామాల్లో పర్యటిస్తూ, ద్విచక్ర వాహనదారులకు, హెల్మెట్, అట్లాగే ఫోర్ వీల్స్ వాహనదారులకు, అన్ని ఆధారాలు ఉంటేనే వాహనాలు నడపడానికి వీలుంటుందని, మరియు లైసెన్స్ మరియు ఆ యొక్క వాహనాలకు భీమాలు, ఇన్సూరెన్స్ గురించి, రోడ్డు భద్రత గూర్చి బెజ్జూరు మండల వాహనదారులకు, మరియు డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలొ భాగంగా బెజ్జూర్ ఎస్సై తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొని బెజ్జూర్ మండలం ప్రజలకు అవగాహన కల్పించారు.

## మాలి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, లెండుగురే శ్యామ్ రావుకు అభినందనల వెల్లువలు

కొమురంభీం (ఆసిఫాబాద్) జిల్లా: :తెలంగాణ రాష్ట్ర మాలి సంక్షేమ సంఘం అధ్యక్షులుగా రెండోసారి ఎన్నికైన లెండుగురే శ్యామ్ రావు కు మాలి సంఘం నాయకులు అభినందనల వెల్లువలు కురిపిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మాలి కులాస్తులతో రెండవ సారి అధ్యక్షుడుగా ఎన్నుకోబడిన రాష్ట్ర అధ్యక్షులు శ్యామ్ రావుని కొమురం భీం (ఆసిఫాబాద్) జిల్లా కాగజ్ నగర్ పట్టణంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మాలి కులస్తులు మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం వేసి, శాలువాతో సత్కరించి, అభినందనలతొ పాటు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రామగుండం ఎన్టీపీసీ (గోదావరిఖని) లారి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, సిర్పూరు నియోజక వర్గ ప్రచార కార్యదర్శి రమేష్, మాలి సంఘం నాయకులు గుర్లె బాబురావు-పద్మ, కౌటాల మండలం నందికొండ గ్రామస్థులు మోర్లె వెంకటేష్-శోభ, రెబ్బన మండలం పుంజుమెరగూడ గ్రామస్థులు గుర్లె కాశయ్య-విజయలక్ష్మి, చింతలమానేపల్లి మండలం డబ్బా గ్రామస్థులు, మాలి సంఘం నాయకులు గుర్లె శ్రీనివాస్ తొపాటు తదితరులున్నారు.

# అద్వాన స్థితిలో రహదారి..

దేవరకద్ర మండల కేంద్రం నుంచి హజిలాపురం వెళ్లే రహదారి పూర్తిగా అద్వాన స్థితిలో ఉన్నదని ప్రజలు వాహనదారులు అంటున్నారు. అధికారులకు ప్రజాప్రతితులకు ఈ రహదారి గురించి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా కూడా ఎవరు పట్టించుకోవడం లేదని ప్రజలు అంటున్నారు. సొంత గ్రామానికి వెళ్లాలంటే తమకు ఇబ్బందికరంగా ఉన్నదని ప్రజలు వాహన దారులు అంటున్నారు. అక్కడ ఒక వంతెన నిర్మిస్తే బాగుందని ప్రజలు వాహన దారులు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకొని వెంటనే వంతెన నిర్మించి రాకపోకలు జ రిగేందుకు యుద్ధ ప్రాతిపదిక చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### మానసిక, శారీరక దృఢత్వాన్ని క్రీడల వల్ల సాధించవచ్చు - జిల్లా ఎస్పి అశోక్ కుమార్

### అనునిత్యం విధులలో ఉండే పోలీసులకు వార్షిక క్రీడలు ఉల్లాసాన్ని కలిగిస్తాయి....

జగిత్యాల జిల్లా ప్రతినిధి: :క్రీడలతో స్నేహ భావం పొందడంతో పాటు పని ఒత్తిడి నుండి రిలీఫ్ అవడానికి క్రీడలు ఎంతో దోహదపడుతాయని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. అనునిత్యం విధులలో, నిరంతరం పనిలో నిమగ్నమైన జిల్లా పోలీసులకు ఆటవిడుపుగా జిల్లా పోలీసు వార్షిక క్రీడలు నిర్వహించడం జరిగిందని అన్నారు. గురువారం ఉదయం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ మైదానం నందు జిల్లా ఎస్పీ పాల్గొని పోలీసు క్రీడలను ప్రారంభించారు. మొదటగా క్రీడలను ప్రారంభిస్తున్నట్లు జిల్లా ఎస్పి తెలిపారు. తదుపరి పరేడ్ మైదానం నందు జిల్లాలోని నాలుగు బృందాలుగా ఉన్నటువంటి ఉంటూ చక్కటి పరేడ్ ను నిర్వహించి ముఖ్య అతిథులకు గౌరవ వందనాన్ని అందజేయడం జరిగింది. తదుపరి స్పోర్ట్స్ జెండాను అధికారుల సమక్షంలో ఎస్పి ఆవిష్కరించడం జరిగింది. స్పోర్ట్స్ ప్రారంభమైనట్లు తెలియజేస్తున్నటువంటి బెలూన్లను గాలిలోకి వదిలి జిల్లా పోలీసు వార్షిక క్రీడలను ప్రారంభించారు. అదేవిధంగా క్రీడాజ్యోతిని క్రీడాకారులైనటువంటి వారు పరిట మైదానం చుట్టూ తిరిగి ఎస్పికి అందజేయగా వారు క్రీడా జ్యోతిని వెలిగించారు. అనంతరం క్రీడాకారులచే ఎలాంటి రాగద్వేషాలు లేకుండా నిష్పక్షపాతంగా క్రీడలను ఆడతామని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ మొదటగా క్రీడా పోటీలలో పాల్గొననున్న క్రీడాకారులందరికీ అభినందనలు తెలియజేస్తూ, క్రీడలు ఆడే స్ఫూర్తి గొప్పదని ప్రతి ఒక్కరూ క్రీడలను ఆడుతూ మానసిక శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు. ఇలాంటి క్రీడా పోటీల లోనే ప్రతి ఒక్కరి ప్రతిభ కనబడుతుందని తెలియజేశారు. క్రీడలలో గెలుపోటములు సహజమని ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తితో పోటీలలో పాల్గొనవలసిందిగా తెలియజేశారు. ప్రతిరోజు విధులు నిర్వహించే అధికారులకు, సిబ్బందికి ఆటవిడుపుగా ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహిస్తారని వాటిలో ప్రతి ఒక్కరూ పాల్గొని మానసిక ఉల్లాసాన్ని పొందవలసిందిగా తెలిపారు. ఇలాంటి క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల ఉద్యోగుల మధ్య సఖ్యత పెరిగి, విధులలో కలిసిమెలిసి పనిచేస్తూ ఉండడం జరుగుతుందని తెలిపారు. తదుపరి రన్నింగ్, వాలీబాల్ క్రికెట్ క్రీడలను జిల్లా ఎస్పీ ఆడి క్రీడాకారులను ప్రోత్సహించి ఉత్సాహ పరిచారు. ముఖ్యంగా ఈ క్రీడలు రెండు రోజులపాటు నిర్వహించనున్నట్లు అందులో వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, బ్యాట్మెంటన్, అథ్లెటిక్స్, క్యారం, చెస్ లాంటి వివిధ అంశాలలో ఈ క్రీడలను నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ భీమ్ రావు, డిఎస్పీ లు రఘుచందర్, రాములు ,రంగా రెడ్డి , ఏ ఒశశికల, డి సి ఆర్ బి,ఎస్ బి ఐ టి కోర్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, ఆరిఫ్ అలీ ఖాన్, రఫీ ఖాన్, సి.ఐ లు రాం నరసింహారెడ్డి, వేణుగోపాల్,రవి,కృష్ణారెడ్డి, నిరంజన్ రెడ్డి ,సురేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్.. 10 మంది మావోయిస్టులు మృతి



ఛత్తీస్‌గఢ్: ఛత్తీస్‌గఢ్ లో మావోయిస్టుల కోసం సెర్చ్ ఆపరేషన్లు పోలీసులు ముమ్మరం చేశారు. ఈ క్రమంలో మావోయిస్ట్ పార్టీకి మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. బీజాపూర్ జిల్లా లో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. బీజాపూర్, సుకుమా, దంతెవాడ జిల్లాల పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించారు. సౌత్ బస్తర్ ఏరియాలో మావోయిస్టులు రహస్య సమావేశం ఏర్పాటు చేశారన్న సమాచారంతో పోలీసులు కుంబింగ్ చేపట్టారు. మావోలకు,పోలీసులకు మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. 10 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు సమాచారం. బీజాపూర్ జిల్లాలో గత ఆదివారం భద్రతా సిబ్బందికి, మావోయిస్టులకు మధ్య భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ఈ ఘటనలో నలుగురు మావోయిస్టులు మృతిచెందారు. డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్స్, స్పెషల్ టాస్క్‌ఫోర్స్, స్థానిక పోలీసులు సంయుక్తంగా మావోయిస్టుల కోసం సెర్చింగ్ ఆపరేషన్ నిర్వహించగా, మావోయిస్టులు ఎదురుపడటంతో కాల్పులు జరిగాయి. ఈ నెల 4న బస్తర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో కూడా ఐదుగురు మావోయిస్టులు మృతిచెందిన సంగతి తెలిసిందే. ఈ నెల 6న మావోయిస్టుల కోసం గాలిస్తున్న డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్స్ వాహనాన్ని మావోయిస్టులు మందుపాతరతో పేల్చగా ఈ ఘటనలో 8 మంది జవాన్‌లతో పాటు డ్రైవర్ మృతిచెందారు.

## కోడి పందెం ముసుగులో గొడవ.. వైఎస్సార్‌సీపీ నాయకుడి హత్య!



ఎన్టీఆర్: ఏపీలో కూటమి పాలనలో వైఎస్సార్‌సీపీ యువనేత మణితేజ అనుమానస్పద మృతి తీవ్ర కలకలం రేపుతోంది. ప్రశాంతంగా ఉన్న నందిగామ నియోజకవర్గం ముప్పాళ్లలో టీడీపీ చిచ్చు పెడుతోంది. కోడిపందాల బరిలో జరిగిన గొడవలను అడ్డుపెట్టుకుని మణితేజను పచ్చ గూండాలే హత్య చేసినట్టు స్థానికులు చెబుతున్నారు. ఇక, మణితేజ మృతి విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ నేతలు ఆసుపత్రికి చేరుకున్నారు. మణితేజ మృతి విషయం తెలుసుకుని నందిగామలోని ఆసుపత్రి వద్దకు వైస్సార్‌సీపీ నాయకులు చేరుకున్నారు. మణితేజ మృతదేహాన్ని ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్, మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు, జగ్గయ్యపేట నియోజకవర్గ ఇంఛార్జి తన్నీరు నాగేశ్వరరావు సహా పలువురు పరిశీలించారు. అనంతరం, దేవినేని అవినాష్ మాట్లాడుతూ.. మణితేజది ముమ్మాటికీ రాజకీయ హత్యే. మణితేజ మృతిపై మాకు అనేక అనుమానాలున్నాయి. మణితేజ కుటుంబం వైఎస్సార్‌సీపీలో క్రియాశీలకంగా ఉంటోంది. వారంతా పార్టీలో యాక్టివ్‌గా ఉండటం టీడీపీ నేతలు తట్టుకోలేకపోతున్నారు. ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో టీడీపీ చిచ్చు పెడుతోంది. కోడిపందాల బరిలో జరిగిన గొడవలను అడ్డుపెట్టుకుని మణితేజను పొట్టనపెట్టుకున్నారు. మణితేజ హత్యను టీడీపీ, పోలీసులు ప్రమాదంగా చిత్రీకరించేయత్నం చేస్తున్నారు. మణితేజ మృతదేహానికి ఫోరెన్సిక్ నిపుణులతో పోస్టుమార్టం చేయించాలి. ఈ ఘటనకు కారణమైన వారిని గుర్తించి వారిపై మర్డర్ కేసు నమోదు చేయాలి. మణితేజ కుటుంబానికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుంది. మణితేజ మృతిపై ఉన్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం, పోలీసులదే. ఈ ప్రభుత్వానికి ఇంకా మిగిలింది మూడు సంక్రాంతులే. మళ్లీ వైఎస్ జగన్ అధికారంలోకి వస్తారు. తప్పుచేసిన వారికి చట్టపరంగా కచ్చితంగా శిక్ష పడేలా చేస్తాం. మణితేజ కుటుంబానికి చంద్రబాబు, పవన్, లోకేష్ సమాధానం చెప్పాలి. రెడ్ బుక్ ఇంకా తెరిచే ఉంది ముగిసిపోలేదని లోకేష్ అంటున్నాడు. మనుషుల ప్రాణాలు తీయడమేనా రెడ్ బుక్ అంటే అని ప్రశ్నించారు. అనంతరం, మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు మాట్లాడుతూ.. మణితేజ మృతిని ప్రమాదంగా చిత్రీకరించారు. తలపై బలంగా కొట్టినట్లు చాలా స్పష్టంగా కనిపిస్తోంది. మణితేజ మృతిపై మాకు అనేక అనుమానాలున్నాయి. వైఎస్ జగన్ పుట్టినరోజు వేడుకలు చేసినందుకు మణితేజను పోలీసులు చాలా ఇబ్బంది పెట్టారు. ఇప్పుడు కోడిపందాల వద్ద గొడవ తర్వాత మణితేజ చనిపోయాడు. మణితేజ మృతిని హత్య కోణంలోనే దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. జగ్గయ్యపేట నియోజకవర్గ ఇంఛార్జి తన్నీరు నాగేశ్వరావు మాట్లాడుతూ.. మణితేజది ముమ్మాటికీ హత్యే. మణితేజ మృతిని హత్య కేసుగానే నమోదు చేయాలి. జగ్గయ్యపేట, నందిగామ నియోజకవర్గాల్లో ఇష్టానుసారంగా దాడులు చేస్తున్నారు. జై జగన్ అంటే కేసులు పెడుతున్నారు. వైఎస్సార్‌సీపీ ఫ్లెక్సీలను చించి తిరిగి మా పార్టీ కార్యకర్తలపైనే కేసు నమోదు చేస్తున్నారు. నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారు. పోలీసులను బెదిరిస్తూ వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను వేధిస్తున్నారు' అంటూ ఘాటు విమర్శలు చేశారు.

# ఏసీబీ దూకుడు..

## ఫార్ములా-ఈ కేసులో ఏఎస్ నెక్స్ట్ కంపెనీకి నోటీసులు



హైదరాబాద్: ఫార్ములా-ఈ కార్ రేస్ కేసు లో ఏఎస్ నెక్స్ట్ కంపెనీకి ఏసీబీ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 18న విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొంది. ఈ కేసులో ఇప్పటికే కేటీఆర్, అరవింద్ కుమార్ బీఎల్ఎన్‌రెడ్డిలను ఏసీబీ అధికారులు విచారించిన సంగతి తెలిసిందే.. ఫార్ములా ఈ-కేసు ఒప్పందంపై ఏసీబీ విచారణ చేపట్టనుంది. ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణకు కేటీఆర్ హాజరయ్యారు. ఈ-రేస్ కోసం విదేశీ సంస్థకు నిధుల చెల్లింపుల్లో ఫెమా ఉల్లంఘనలు జరిగాయనే కోణంలో ఈడీ దర్యాప్తు జరుపుతోంది. ఆర్‌బీఐ అనుమతి లేకుండా విదేశీ సంస్థకు రూపాయల్లో కాకుండా బ్రిటన్ పౌండ్స్ రూపంలో నిధులు చెల్లించడంపై ఈడీ అధికారులు దృష్టి పెట్టారు. ఈ కేసులో ఇప్పటికే ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్‌కుమార్‌ను, హుడా మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ ఎన్ రెడ్డిలను ప్రశ్నించారు. నిధుల బదలాయింపునకు తానే ఆదేశించినట్లు కేటీఆర్ ఏసీబీ ముందు, బహిరంగంగా కూడా ప్రకటించారు. అయితే చెల్లింపులు ఏ విధంగా జరగాలి అనేది అధికారులు చూసుకుంటారని చెప్పిన సంగతి తెలిసిందే. కాగా, ఆర్థిక శాఖ నుంచి కానీ కేబినెట్ ఆమోదం కానీ లేకుండా విదేశీ సంస్థకు నిధుల చెల్లింపు మనీ లాండరింగ్ కిందకు వస్తుందన్నది ఈడీ వాదన. కేటీఆర్ గురువారం ఈడీ ముందు హాజరుకావడంతో.. పరిణామాలను ఏసీబీ అధికారులు పరిశీలిస్తున్నారు. అవసరమైతే మరోసారి విచారణకు పిలుస్తామని ముందుగానే కేటీఆర్‌కు ఏసీబీ చెప్పిన నేపథ్యంలో.. విచారణకు రావాలని నోటీసులు జారీచేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. రెండోసారి విచారణకు వస్తే ఆయనను అదుపులోకి తీసుకునే అవకాశం ఉందన్న ప్రచారం జోరుగా సాగుతోంది.

## 8వ వేతన కమిషన్ నియామకానికి ఆమోదం



న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు, పెన్షనర్ల అలవెన్సుల సవరణ కోసం 8వ వేతన కమిషన్ నియామకానికి కేంద్రం ఆమోదం తెలిపింది. వేతన కమిషన్ సిఫారసుల మేరకు వేతనాలు పెరగనున్నాయి. గురువారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో ప్రధాని మోడీ ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. చైర్మన్, ఇద్దరు సభ్యులతో త్వరలో కమిషన్ నియామకం ఉంటుందని తెలిపారు. 2016లో ఏర్పాటైన 7వ వేతన కమిషన్ 2026తో ముగియనుంది.

# అందానికి ఏఐ టచ్!

### టెక్నాలజీతో రియల్ టైమ్ ఎక్స్‌పీరియన్స్

### చర్మ స్వభావాన్ని విశ్లేషించేందుకు ఆన్‌లైన్ టూల్స్

### ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్ తోడు...

### తదనుగుణంగా సౌందర్య ఉత్పత్తుల సిఫార్సు

### బ్యూటీ స్టార్టప్‌లతో పాటు పెద్ద కంపెనీలదీ ఇదే రూటు...

### షుగర్ కాస్మెటిక్స్, మామాఎర్త్, ప్లమ్, పర్పుల్, నైకా జోరు



రమ్య తన పొడి చర్మానికి తగిన సౌందర్య ఉత్పత్తుల కోసం ఆన్‌లైన్‌లో వెతుకుతోంది. ఒక కంపెనీ వెబ్‌సైట్‌లోని టూల్ ఆకట్టుకుంది. రకరకాల యాంగిల్స్‌లో సెల్ఫీలను క్యాప్చర్ చేసి పంపింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)తో ఆమె ముఖాన్ని విశ్లేషించి తగిన ప్రోడక్టులను సిఫార్సు చేయడం.. వాటిని కొనుగోలు చేయడం క్షణాల్లో జరిగిపోయాయి. ఆ కాస్మెటిక్స్ బాగా పనిచేయడంతో చాన్నాళ్లుగా వెంటాడుతున్న తన సమస్యకు పరిష్కారం లభించింది. సౌందర్య, వ్యక్తిగత సంరక్షణ (బీపీసీ) రంగంలో టెక్నాలజీ కొత్త పుంతలకు ఇది ఓ మచ్చుతునక మాత్రమే! బ్యూటీ, పర్సనల్ కేర్ రంగంలో ఇప్పుడు హైపర్ పర్సనలైజేషన్ గేమ్ చేంజర్‌గా మారుతోంది. చర్మ స్వభావానికి అనుగుణంగా వ్యక్తిగత ప్రొడక్టుల వాడకానికి డిమాండ్ జోరందుకోవడంతో కంపెనీలు ఏఐ, మెషీన్ లెర్నింగ్ ఇతరత్రా అధునాతన టెక్నాలజీల బాట పడుతున్నాయి. ఏఐతో అందానికి వన్నెలద్దుతున్నాయి. వినియోగదారులకు కూడా ఈ రియల్ టైమ్ ఎక్స్‌పీరియన్స్ తెగ నచ్చేస్తుండటంతో పాటు మంచి ఫలితాలు కూడా ఇస్తున్నాయి. దీంతో బ్యూటీ బ్రాండ్స్‌లో స్టార్టప్‌లు మొదలు.. ఇప్పటికే బాగా పాతుకుపోయిన పెద్ద కంపెనీలు సైతం ఏఐ మంత్రాన్ని జపిస్తున్నాయి. ఎవరైనా సరే తమ సెల్ఫీలను తీసి పంపితే చాలు.. ఏఐ మోడల్ వాటిని ప్రాసెస్ చేసి, అత్యంత నిశితమైన సమస్యలను సైతం గుర్తిస్తుంది. చర్మం రకం, మొటిమలు, నలుపు మచ్చలు, రంగు మారడం, పొడిబారడం, ఎగుడుదిగుడు చర్మం, ముడతలు, గుంతలను గుర్తించి, రియల్ టైమ్‌లో వ్యక్తిగతంగా సరైన సిఫార్సులు అందిస్తుంది.

### డేటా ఎనలిటిక్స్ దన్ను...

బ్యూటీ స్టార్టప్‌లు గత రెండు మూడేళ్లుగా వినియోగదారుల నుంచి పెద్ద మొత్తంలో సేకరించిన డేటా ఆధారంగా ఎప్పటికప్పుడు టెక్నాలజీని అప్‌డేట్ చేసుకోగలుగుతున్నాయి. వేలాది మంది వ్యక్తిగత డేటాలోని అంశాలను విశ్లేషించి యూజర్లను పొడి చర్మం, పిగ్మెంటెడ్ స్కిన్, మొటిమలు, జిడ్డు చర్మం వంటి వివిధ విభాగాలుగా విభజిస్తున్నాయి. ఆపై ఏఐ టెక్నాలజీ పని మొదలుపెడుతుంది. వినియోగదారులు పంపించే తాజా ఫేస్ ఇమేజ్‌లను ఇప్పటికే గుర్తించి, విభజించిన లక్షణాల ఆధారంగా సరిపోల్చడం ద్వారా వారి చర్మ స్వభావాన్ని అంచనా వేస్తుంది. ఈ ప్రక్రియతో బ్యూటీ కంపెనీలు ఒక్క చర్మాన్ని మాత్రమే కాకుండా పెదాలు, శిరోజాలను కూడా విశ్లేషించి, తదనుగుణంగా ఉత్పత్తులను సూచిస్తున్నాయి. ఉదాహరణకు, ట్రాయా, రావెల్ వంటి హెయిర్ కేర్ స్టార్టప్‌లు క్విక్ ఆన్‌లైన్ సర్వే నిర్వహించి, మెషీన్ లెర్నింగ్ ద్వారా ఎవరికి ఎలాంటి పదార్థాలతో కూడిన ప్రొడక్టు అవసరమనేది కొద్ది నిమిషాల్లోనే సిఫార్సు చేస్తుండడం విశేషం!

### స్మార్ట్ టూల్స్..

ఆన్‌లైన్ బ్యూటీ స్టోర్ పర్పుల్.. సొంతంగా పర్పుల్ స్కిన్ ఎనలైజర్ అనే ఏఐ ఇమేజ్ రికగ్నిషన్ టూల్‌ను అభివృద్ధి చేసింది. ఇది యూజర్ల చర్మాన్ని రియల్ టైమ్‌లో విశ్లేషిస్తుంది. ఆపై దీని స్మార్ట్ కస్టమర్ రిలేషన్‌షిప్ మేనేజ్‌మెంట్ (సీఆర్ఎం) టూల్ మెషీన్ లెర్నింగ్‌ను ఉపయోగించి హైపర్ పర్సనలైజ్డ్ ఉత్పత్తులను సిఫార్సు చేస్తుందని సంస్థ ఇంజినీరింగ్ హెడ్ వివేక్ పరిహార్ చెబుతున్నారు. ఇక లోరియల్ ప్రొడక్టులను విక్రయించే నైకా కూడా అధునాతన ఏఐ ఆధారిత వర్చువల్ టెక్నాలజీ 'మోడిఫేస్'ను ఉపయోస్తోంది. వినియోగదారులు ఆగ్మెంటెడ్ రియాలిటీ (ఏఆర్) అనుభవం ద్వారా తమకు సరిపడే ప్రొడక్టులను ఎంచుకునే అవకాశం ఇది కల్పిస్తుంది. ఈ సాఫ్ట్‌వేర్ దాదాపు 88 శాతం ఖచ్చితత్వంతో ఫేస్ ఆకారం, స్కిన్ టోన్, శిరోజాల రంగుతో సహా అనేక అంశాలను గుర్తించగలదు. అడ్వాన్స్‌డ్ డిజిటల్ ఫీచర్ల కస్టమర్లతో మరింతగా అనుసంధానమయ్యేందుకు, వారికి మరింత ప్రభావవంతమైన, ఆహ్లాదకరమైన షాపింగ్ అనుభవాన్ని అందించేందుకు దోహదం చేస్తున్నాయని బ్యూటీ స్టార్టప్ షుగర్ కాస్మెటిక్స్ సీఈఓ వినీతా సింగ్ పేర్కొన్నారు. 'యూజర్ల కొనుగోలు హిస్టరీ ఆధారంగా సిఫార్సులు చేసేందుకు మెషీన్ లెర్నింగ్ ఆల్గోరిథమ్స్ ఉపయోగపడుతున్నాయి. ఫేస్ ఫౌండేషన్ కొన్న వారు మస్కారాను కూడా కొనుగోలు చేసే అవకాశం ఎక్కువగా ఉంటుంది' అని కంపెనీ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ జాస్మిన్ గోహిల్ పేర్కొన్నారు.

### ఫీడ్ బ్యాక్, సందేహాలు, డెలివరీలోనూ...

కస్టమర్ల ఫీడ్‌బ్యాక్, సందేహాలు, లాజిస్టిక్స్, వేర్‌హౌసింగ్ వంటి అన్ని దశల్లోనూ టెక్నాలజీ అక్కరకొస్తోంది. యూజర్ల సందేహాలను మరింత సమర్థవంతంగా విభజించి, విశ్లేషించేందుకు పెప్ బ్రాండ్స్ క్యాప్చర్ అనే ఏఐ ఆధారిత టూల్‌ను ఉపయోగిస్తోంది. అలాగే సెల్ఫ్ లెర్నింగ్ బ్యూటీ డిక్షనరీతో కూడిన సెర్చ్ ఇంజిన్‌ను పర్పుల్ అందుబాటులోకి తెచ్చింది. దీనిలోని జీపీటీ ఆధారిత టూల్ వల్ల యూజర్లు సెర్చ్ చేస్తున్నప్పుడు ఆటోమేటిక్‌గా స్పెల్లింగ్ కరెక్ట్ చేయడం వంటివి చేస్తుంది. ఇక చాలా మందికి ఇంగ్లిష్‌లో తమ సందేహాలు చెప్పడం పెద్ద సమస్య. వారికోసం పర్పుల్ స్థానిక భాషలో సెర్చ్‌ను కూడా ప్రవేశపెట్టింది. యూజర్లకు వీలైనంత త్వరగా డెలివరీ చేసేందుకు సరైన వేర్‌హౌస్, రవాణా సంస్థలను ఎంచుకోవడంలోనూ స్టార్టప్‌లకు ఏఐ, ఎంఎల్ టూల్స్ తోడ్పడుతున్నాయి.

# ఈఫిల్ టవర్‌పైకి విమానం!

### బెడిసికొట్టిన పాక్ ఎయిర్‌లైన్స్

### సోషల్ మీడియా యాడ్

### ఇంటర్నెట్లో తీవ్ర విమర్శలు, మీమ్‌లు

### మూర?త్వమంటూ మండిపడ్డ ప్రధాని

### పార్లమెంటులోనూ తీవ్ర చర్చ

### సమగ్ర విచారణకు ప్రధాని ఆదేశం



ఈ ఫొటో చూస్తే ఏం గుర్తొస్తోంది? న్యూయార్క్ జంట టవర్లను విమానాలతో కూల్చేసిన 9/11 ఉగ్ర దాడే కదూ! కానీ నిజానికిది పాకిస్తాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్ (పీఐఏ) రూపొందించిన ప్రకటన! భద్రతా ఆందోళనలతో పీఐఏపై విధించిన నిషేధాన్ని నాలుగేళ్ల అనంతరం ఇటీవలే యూరోపియన్ యూనియన్ తొలగించింది. దాంతో పాక్ నుంచి యూరప్‌కు విమాన సర్వీసులు తిరిగి మొదలయ్యాయి. దీనికి సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం కల్పించే ప్రయత్నాల్లో భాగంగా పీఐఏ చేసిన ప్రయత్నమిది! కాకపోతే ప్రకటనలో పీఐఏ విమానం నేరుగా పారిస్‌లోని ప్రఖ్యాత ఈఫిల్ టవర్‌పైకి దూసుకెళ్తున్నట్టుగా కనిపిస్తోంది. పైగా, 'పారిస్! ఈ రోజే మేమొచ్చేస్తున్నాం!'అంటూ క్యాప్షన్ కూడా జోడించారు!! అలా అచ్చం అమెరికాపై ఉగ్ర దాడిని గుర్తుకు తెస్తుండటంతో పీఏఐ ప్రకటన పూర్తిగా బెడిసికొట్టింది. యాడ్‌ను 9/11 ఉగ్ర దాడితో పోలుస్తూ నెటిజన్లంతా తీవ్రంగా ఎద్దేవా చేస్తున్నారు. దీనిపై పుట్టుకొచ్చిన మీమ్‌లు సోషల్ మీడియాలో రోజంతా వైరలయ్యాయి. సరదా కామెంట్లు, వ్యంగ్యాస్త్రాలు వెల్లువెత్తుతున్నాయి. పీఐఏకు కొత్త గ్రాఫిక్ డిజైనర్ చాలా అవసరమంటూ రాజకీయ విశ్లేషకుడు ఇయాన్ బ్రెమర్ చెణుకులు విసిరారు.

### పార్లమెంటులోనూ ప్రస్తావన!

యాడ్ ఉదంతం అంతర్జాతీయంగా పరువు తీయడంతో తలపట్టుకోవడం పాక్ ప్రభుత్వం వంతయింది. ఇది మూర?త్వానికి పరాకష్ట అంటూ ప్రధాని షహబాజ్ షరీఫ్ తీవ్రంగా మండిపడ్డారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తుకు కూడా ఆదేశించారు. బాధ్యులను కఠినంగా శిక్షించాలని స్పష్టం చేశారు. పాక్ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి ఇసాక్ దార్ అయితే ఈ అంశాన్ని ఏకంగా పార్లమెంటులోనే ప్రస్తావించారు. 'ఫొటోయే చాలా అభ్యంతరకరం మొర్రో అంటే, క్యాప్షన్ మరింత దారుణంగా ఉంది'అంటూ వాపోయారు. "ప్రధాని కూడా దీనిపై చాల ఆగ్రహంగా ఉన్నారు. ఈ ప్రకటనను ఎవరు అనుమతించారో విచారణలో తేలుతుంది. వారిపై కఠిన చర్యలు తప్పవు"అని చెప్పుకొచ్చారు. న్యూయార్క్‌లో వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై 2001లో జరిగిన ఉగ్ర దాడిలో 3,000 మందికి పైగా మరణించడం తెలిసిందే. విమానాలను హైజాక్ చేసిన ఉగ్రవాదులు జంట టవర్లను వాటితో ఢీకొట్టారు. దాంతో టవర్లు నేలమట్టమయ్యాయి.

### తొలిసారేమీ కాదు

అర్థంపర్థం లేని ప్రకటనతో అభాసుపాలు కావడం పీఐఏకు కొత్తేమీ కాదు. 2016లో ఇస్లామాబాద్ విమానాశ్రయంలోనే గ్రౌండ్ స్టాఫ్ మేకను బలివ్వడం అంతర్జాతీయంగా పతాక శీర్షికలకెక్కింది. అంతకుముందు 1979లో ఏకంగా పాక్‌కు చెందిన బోయింగ్ 747 విమానం నేరుగా న్యూయార్క్ జంట టవర్లపైకి దూసుకెళ్తున్నట్టుగా పీఐఏ యాడ్ రూపొందించింది. అది తీవ్ర విమర్శలకు దారితీసింది. ఈ గతానుభవాల నుంచి పీఐఏ ఏమీ నేర్చుకోలేదని తాజాగా రుజువైందని నెటిజన్లు దుమ్మెత్తిపోస్తున్నారు. పీఐఏ గ్రాఫిక్స్ హెడ్‌కు చరిత్రకు సంబంధించి క్రాష్ కోర్స్ చేయిస్తే మేలంటూ సలహాలిస్తున్నారు.

# కచ్చితత్వం దిశగా...



పక్షుల, పాముల, జంతువుల ప్రవర్తనను చూసీ...ఆకాశం తీరుతెన్నులు గమనించీ, గాలివాటు, దాని వేగం గ్రహించీ వాతావరణాన్ని అంచనా కట్టే గతకాలపు రోజుల నుంచి ఇవాళ ఏం జరుగుతుందో, వచ్చే నాలుగైదు రోజుల్లో ఎలాంటి వాతావరణం ఉండబోతున్నదో, రాగల సంవత్సరమంతా ఎలాంటి స్థితిగతులుంటాయో స్పష్టంగా వివరించే సమాచారం అందరికీ అందుబాటులో కొచ్చింది. గత నూట యాభయ్యేళ్లుగా అవిచ్ఛిన్నంగా ఈ పనిలోనే నిమగ్నమై కోట్లాది పౌరులకు చేదోడువాదోడుగా నిలిచిన భారతీయ వాతావరణ విభాగం(ఐఎండీ) తన వార్షికోత్సవాన్ని మంగళ వారం ప్రధాని మోదీ సమక్షంలో ఘనంగా నిర్వహించుకుంది. ఒక దేశ విజ్ఞాన శాస్త్ర అవగాహన ఆ దేశంలోని వైజ్ఞానిక సంస్థల ప్రగతిలో ప్రతిఫలిస్తుందని ఈ సందర్భంగా మోదీ చెప్పిన మాట అక్షరసత్యం. ఈ నూటయాభయ్యేళ్లలో ఐఎండీ సాధించిన ప్రగతి ఇందుకు సాక్ష్యం. 'వాన రాకడ... ప్రాణం పోకడ' ఎవరికీ తెలియదనే నానుడి నుంచి మనం చాలా దూరం వచ్చాం. ఇక పోవటం ఖాయమనుకున్న ప్రాణాన్ని నిలబెట్టడానికీ, పునర్జన్మ ఇవ్వడానికీ అధునాతన వైద్య సదుపాయాలు విస్తృతంగా అందుబాటులోకొచ్చాయి. అలాగే వాన ఎక్కడ కురుస్తుందో, దాని తీవ్రత ఏపాటో అంచనా వేయగలుగుతున్నాం. తుపాను ఏర్పడే అవకాశాలు, దాని గమ్యం, గమనం, అది మోసుకు రాగల విపత్తు గురించీ హెచ్చరించటంతో పాటు కరవుకాటకాల ప్రమాదాన్ని తెలియ జెప్పటం ఆ రంగంలో సాధించిన ప్రగతికి తార్కాణం. మూడు రోజుల వరకూ వాతావరణం ఎలా ఉండబోతున్నదో చెప్పే స్వల్పకాలిక అంచనాలు, పదిరోజుల వరకూ వాతావరణ పోకడల్ని వివరించగల మధ్య శ్రేణి అంచనాలు, నెల పాటు ఏ వారమెలా వుంటుందో తెలియజేయగల సామర్థ్యం ఇప్పుడు మన సొంతం. ఇంకా స్థానిక వాతావరణాలను అంచనా వేయగలిగే దిశగా ఐఎండీ ముందుకెళ్తోంది. పేరులో తప్ప జనాభా రీత్యా, సంపద రీత్యా, లేదా విస్తీర్ణం రీత్యా ఏ రకంగానూ 'గ్రేట్' అనే పదానికి అర్హత లేని బ్రిటన్ నుంచి వచ్చిన వలస పాలకులు ఈ దేశంలోని వాతావరణ తీరుతెన్నులు చూసి అయోమయంలో పడ్డారు. వీటిని సక్రమంగా అంచనా వేసే సాధనాలు లేకపోతే సరిగా పాలించటం అసాధ్యమన్న నిర్ణయానికొచ్చిన ఫలితంగానే 1875లో సర్ చార్లెస్ చాంబర్లేన్ నేతృత్వంలో ఐఎండీని నెలకొల్పారు. అంతవరకూ రైతులు సంప్రదాయంగా అనుసరిస్తూ వచ్చిన విధానాలన్నీ క్రమేపీ కనుమరుగై వాతావరణ అధ్యయనం కొత్త పుంతలు తొక్కటం ప్రారంభించింది. కేవలం బ్రిటన్ వాతావరణాన్ని పోలి వుంటుందన్న ఏకైక కారణంతో తమ వెసులుబాటు కోసం సిమ్లాలోని పర్వత ప్రాంతంలో మొదలెట్టిన ఐఎండీ వల్ల పెద్దగా ప్రయోజనం ఉండటం లేదని గ్రహించాక 1928లో పుణేకు తరలిరావటం, ఆ తర్వాత రెండో ప్రపంచ యుద్ధ కాలంలో ఢిల్లీకి వెళ్లటం తప్పనిసరైంది. ఐఎండీ డైరెక్టర్ జనరల్‌గా వచ్చిన గిల్బర్ట్ వాకర్ 1904%-%1924 మధ్య రెండు దశాబ్దాల సమయంలో భారత వాతావరణంలో చోటుచేసుకున్న అసాధారణతలపై అధ్యయనం చేయటంతో అనేక అంశాలు బయటపడ్డాయి. ముఖ్యంగా ఉష్ణమండల ప్రాంత పసిఫిక్ మహా సముద్ర జలాలపై ఉండే వాయుపీడనంలో వచ్చే హెచ్చుతగ్గులే ప్రపంచ వ్యాప్తంగా వాతావరణ స్థితిగతులను ప్రభావితం చేస్తున్నాయని ఆ అధ్యయనం తేల్చాక వాతావరణాన్ని అర్థంచేసుకునే తీరే మారిపోయింది. పసిఫిక్ జలాలపై ఉండాల్సిన సాధారణ ఉష్ణోగ్రతలో మైనస్ 17 డిగ్రీల సెల్సియస్ మేరకు హెచ్చితే లానినో... ఆ ఉష్ణోగ్రత మైనస్ 17 డిగ్రీల కన్నా తగ్గితే లానినా ఏర్పడు తుందని తేలింది అప్పుడే. ఇదంతా అర్థమయ్యాక రాగల కాలంలో వాతావరణమెలా వుండనున్నదో అంచనా వేయటం సులభమైంది. వాతావరణంలో విడిచిపెట్టే బెలూన్‌లు గాలిలో తేమనూ, ఉష్ణోగ్రతనూ ఇట్టే చెప్పగలుగుతుండగా ఉపగ్రహాలు నేల పరిస్థితుల గురించి సమాచారం ఇస్తున్నాయి. స్వాతంత్ర్యానంతరం వాతావరణాన్ని కొలవటానికి రాడార్ల వంటి ఉపకరణాలు అందుబాటు లోకొచ్చాయి. 1971లో తొలి తుపాను హెచ్చరిక కేంద్రం ఏర్పాటైతే, 1990ల్లో ఇస్రో ఉపగ్రహాలు పంపే డేటాతో వాతావరణ అంచనాల కచ్చితత్వం పెరిగింది. సెకనుకు కొన్ని లక్షల గణనలను చేయగలిగిన అధునాతన సూపర్ కంప్యూటర్ వినియోగం మొదలయ్యాక రుతుపవనాలు, తుపానుల గురించి మాత్రమే కాదు... వడగాల్పులు, వరదల వంటి వైపరీత్యాల గురించి కూడా చెప్పగలుగుతున్నారు. మన దేశంలో సాగుకు యోగ్యమైన భూమిలో 60 శాతం కేవలం వర్షాధారం కావటం, జనాభాలో మూడింట రెండొంతుల మందికి జీవనాధారం వ్యవసాయమే కావటం వల్ల ఐఎండీ చెప్పే అంచనాలు ఎంతో అవసరం. అందుకే వర్షాలు సరిగ్గా ఎక్కడ పడతాయో, ఏ ప్రాంతంలో వడగాడ్పులు వీచవచ్చో, ఎక్కడ పిడుగులు పడే అవకాశం ఉన్నదో కూడా పదేళ్లుగా చెప్పగలుగుతోంది. కృత్రిమ మేధ దీన్ని మరింత పదునెక్కించింది. ఐఎండీ అంచనాల వల్ల ప్రభుత్వాలు అప్రమత్తమై లక్షలమందిని సురక్షిత ప్రాంతాలకు తరలించటం, వేలాది ప్రాణాలను కాపాడుకోవటం సాధ్యమవుతోంది. ఇది ముమ్ముందు ఇంకా విస్తరించి కనీసం అయిదురోజుల ముందు 90 శాతం కచ్చితత్వంతో చెప్పగలిగే విధానాలను అభివృద్ధి చేసుకోవాలనీ, ఆఖరికి భూకంపాల రాకడను సైతం పసిగట్టగలగాలనీ ఐఎండీ 2047 విజన్ డాక్యుమెంటు విడుదల సందర్భంగా మోదీ చేసిన సూచన శిరోధార్యం. ఈ అంచనాలు మన దేశానికి మాత్రమే కాదు...ఆసియా ప్రాంత దేశాలకు సైతం ఎంతో మేలుచేస్తాయి. పంటల దిగుబడిపై, ఆర్థికవ్యవస్థ తీరుతెన్నులపై మరింత మెరుగైన అంచనాలకు తోడ్పడతాయి.

## జనవరి 21 నుండి రైతు జాతా పున:ప్రారంభం



చండీగఢ్: జనవరి 21 నుండి రైతు జాతాను పున:ప్రారంభించనున్నట్లు రైతు సంఘాలు ప్రకటించాయి. పంజాబ్ హర్యానాల మధ్య శంభుసరిహద్దు నుండి 101 మంది రైతుల బృందం ఢిల్లీమార్చ్ చేపట్టనుందని కిసాన్ మజ్దూర్ మోర్చా (కెఎంఎం) నేత సర్వాన్‌సింగ్ పంధేర్ గురువారం ప్రకటించారు. జనవరి 21 నుండి 101 మంది రైతులతో జాతాను పున:ప్రారంభించాలని సంయుక్త కిసాన్ మోర్చా (రాజకీయేతర విభాగం ఎస్‌కెఎం), కెఎంఎంలు నిర్ణయించినట్లు తెలిపారు. గత 11 నెలలుగా శంభు, ఖన్నౌరిల్లో దీక్ష చేపడుతున్నప్పటికీ .. రైతుల డిమాండ్లను కేంద్రం ఆమోదించడం లేదని సర్వాన్‌సింగ్ మండిపడ్డారు. రైతులతో కేంద్ర ప్రభుత్వం చర్చలకు సిద్ధంగా లేదని, ఆందోళనను మరింత తీవ్రతరం చేయాలన్నది రెండు సంఘాల నిర్ణయమని అన్నారు. గత 50 రోజులుగా ఆమరణ నిరాహారదీక్ష చేపట్టిన రైతు నేత జగ్జిత్ సింగ్ దల్లేవాల్‌కి సంఘీభావంగా 111 మంది రైతుల బృందం కన్నౌరీ సరిహద్దులో ఆమరణ దీక్ష చేపట్టిన మరుసటి రోజు ఈ ప్రకటన వెలువడటం గమనార్హం. డిసెంబర్ 6, డిసెంబర్ 8 మరియు డిసెంబర్ 14 తేదీలలో 101 మంది రైతులతో కూడిన జాతా శంభు సరిహద్దు నుండి ఢిల్లీ వెళ్లేందుకు యత్నించిన సంగతి తెలిసిందే. ఈ మూడు ప్రయత్నాల్లో రైతులపై భద్రతా బలగాలు, హర్యానా పోలీసులు టియర్‌గ్యాస్, షెల్స్‌ను ప్రయోగించాయి. దీంతో దాదాపు 50 మంది రైతులకు గాయాలయ్యాయి. డిసెంబర్ 14న ఈ జాతాలో పాల్గొనని ఓ రైతు విషం తాగాడు.

## ఈసిని నిలదీసిన కేజ్రీవాల్



న్యూఢిల్లీ : బిజెపపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆప్ చీఫ్ కేజ్రీవాల్ గురువారం ఎన్నికల కమిషన్ (ఈసి)ని నిలదీశారు. బిజెపి నేత పర్వేష్ వర్మ బహిరంగంగా నగదు, వస్తువులు పంపిణీ చేశారని ప్రపంచమంతా చెబుతున్నప్పటికీ, ఈసికి మాత్రం ఆధారాలు, సాక్షులు లభించడం లేదని దుయ్యబట్టారు. ఓట్ల కోసం బిజెపి నేత పర్వేష్ వర్మ నగదు, వస్తువులు పంపిణీ చేస్తున్నారని ఆప్ ముఖ్యమంత్రి అతిషి మండిపడిన సంగతి తెలిసిందే. కేజ్రీవాల్ పోటీ చేస్తున్న న్యూఢిల్లీ నియోజకవర్గంలో ముక్కోణపు పోటీ నెలకొంది. కేజ్రీవాల్‌పై బిజెపి నుండి ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు పర్వేష్ వర్మ,, కాంగ్రెస్ నుండి షీలాదీక్షిత్ కుమారుడు సందీప్ దీక్షిత్‌లు పోటీపడుతున్నారు. ఢిల్లీలోని అధికార ఆప్ పార్టీ దేశంలోని రోహింగ్యాలను, అక్రమవలసదారులకు అండగా నిలుస్తోందని బిజెపి విమర్శించింది. అక్రమంగా వలస వచ్చిన వారికి లబ్ధి చేకూరకుండా ఓటరు కార్డుల సర్వే చేపట్టామని చెప్పుకొచ్చింది. వర్మపై ఆప్ చేసిన ఫిర్యాదులను పరిశీలించాల్సిందిగా గతంలో ఢిల్లీ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్‌ని ఈసి ఆదేశించింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఒకే విడతలో ఫిబ్రవరి 5న జరగనున్నాయి. ఫిబ్రవరి 8న ఫలితాలు వెలువడనున్నాయి.

## సుప్రీంకోర్టు జడ్జీగా జస్టిస్ కృష్ణన్ వినోద్ చంద్రన్ ప్రమాణస్వీకారం



న్యూఢిల్లీ : సుప్రీంకోర్టు జడ్జీగా జస్టిస్ కృష్ణన్ వినోద్ చంద్రన్ ప్రమాణ స్వీకారం చేశారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా గురువారం ఆయనతో ప్రమాణం చేయించారు. ఆయన నియామకంతో సుప్రీంకోర్టు జడ్జీల సంఖ్య 33కి చేరింది. పూర్తి బెంచ్ కోసం మరొకరి నియామకం జరగాల్సి వుంది. జస్టిస్ చంద్రన్ గతంలో పాట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్నారు. ఈ ఏడాది జనవరి 7న చంద్రన్‌ను సుప్రీంకోర్టు జడ్జీగా నియమించాలని సుప్రీంకోర్టు కొలీజియం కేంద్రానికి సిఫార్సు చేసింది. జస్టిస్ చంద్రన్ 2011లో కేరళ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అనంతరం 2023 మార్చిలో పాట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు.

## అంతరిక్షంలో స్పేడెక్స్ అనుసంధానం విజయవంతం



న్యూఢిల్లీ : స్పేడెక్స్ డాకింగ్ ప్రయోగం విజయవంతమైనట్లు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) గురువారం ప్రకటించింది. అమెరికా, రష్యా, చైనా తర్వాత ఈ చారిత్రాత్మక ప్రయోగాన్ని చేపట్టిన నాలుగవ దేశంగా భారత్ నిలిచింది. డిసెంబర్ 30న పిఎస్ఎల్‌వి సి60 ద్వారా ప్రయోగించిన రెండు ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపిన సంగతి తెలిసిందే. ఈ రెండు ఉపగ్రహాలు ఎస్‌డిఎక్స్01 (ఛేజర్), ఎస్‌డిఎక్స్ 02 (టార్గెట్)లను ఇస్రో టెలిమెట్రీలోని మిషన్ ఆపరేషన్స్ కాంప్లెక్స్ (ఎంఒఎక్స్) నుండి అంతరిక్షంలోకి అనుసంధానం చేసినట్లు ఇస్రో ప్రకటించింది. క్లిష్టతరమైన డాకింగ్ విధానాన్ని ఇస్రో టెలిమెట్రీ, ట్రాకింగ్ మరియు కమాండ్ నెట్‌వర్క్ (ఐఎస్‌టిఆర్‌ఎసి) పర్యవేక్షించిందని తెలిపింది. అంతరిక్ష నౌక డాకింగ్ పూర్తయిందని, ఇదో చారిత్రాత్మక క్షణమని ఇస్రో సోషల్‌మీడియా ఎక్స్‌లో పేర్కొంది. చంద్రునిపైకి భారతీయ వ్యోమగామిని పంపడం, చంద్రుని నుండి నమూనాలను భూమిపైకి తీసుకురావడం, భారతీయ అంతరిక్ష కేంద్ర నిర్వహణకు ఈ సాంకేతికత అవసరమని తెలిపింది.ు

## అభ్యర్థుల నాలుగో జాబితాను విడుదల చేసిన కాంగ్రెస్



న్యూఢిల్లీ : ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ 15 సంవత్సరాలు అధికారంలో ఉంది. అయితే గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కి ఎదురుదెబ్బ తగిలింది. వచ్చే నెల ఫిబ్రవరి 5న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్, బిజెపి పార్టీలతో కాంగ్రెస్ పోటీ పడనుంది. బుధవారం 16 మంది అభ్యర్థులతో నాలుగో జాబితాను కాంగ్రెస్ విడుదల చేసింది. ఐదు నియోజకవర్గాల అభ్యర్థులను హస్తంపార్టీ ఇప్పటికే ఖరారు చేసింది. అయితే రోహ్తాస్ నగర్, తిమార్పూర్ స్థానాలకు ఆ పార్టీ ఇప్పటివరకు అభ్యర్థుల పేర్లను ఖరారు చేయలేదు. కాగా, అభ్యర్థుల ఐదో జాబితాలో పలువురు ప్రముఖులు ఉన్నారు. బవానా నియోజకవర్గం నుంచి సురేంద్ర కుమార్ (ఎస్‌సి), రోహిణి నుంచి సుమేష్ గుప్తా, కరోల్ బాగ్ (ఎస్సీ) నుంచి ధనక్, తుగ్లకాబాద్ నుంచి వీరేంద్ర బిధూరి, బదర్‌పూర్ నుంచి అర్జున్ భదానా అభ్యర్థులుగా నిలవనున్నారు. ఢిల్లీలో 5వ తేదీ మొదటి దశలోనే ఎన్నికలు జరగనున్నాయి. 8వ తేదీ ఎన్నికల ఫలితాలు వెలవడనున్నాయి.

# ఫలరాజుపై మంచు పంజా!

### నీరుగారుతున్న మామిడి రైతుల ఆశలు
### వాతావరణ మార్పులతో విరబూయని పూత
### చలి వల్ల ఆలస్యమవుతున్న వైనం
### దిగుబడిపై పడనున్న ప్రభావం
### ఆందోళనలో రైతన్నలు
### ఉమ్మడి కర్నూలు జిల్లాలో 15 వేలకు పైగా ఎకరాల్లో మామిడి తోటలు

మామిడి రైతుకు దిగుబడి దిగులు పట్టుకుంది. వాతావరణంలో మార్పుల కారణంగా ఈ ఏడాది మామిడి పూత ఆలస్యమవుతోంది. జనవరి మాసం ప్రారంభమై పక్షం రోజులైనా ఆశించిన మేర పూత రాలేదు. ఏటా డిసెంబర్ చివరికల్లా మామిడిచెట్లు పూతతో నిండి కళకళలాడేవి. ఈసారి చలి తీవ్రత, పొగమంచు ప్రభావంతో ఆ పరిస్థితి కనిపించకపోవడంతో ఎన్నో ఆశలతో వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టిన రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇక్కడ కనిపిస్తున్న మామిడితోట కర్నూలు మండలం శివరామపురం గ్రామం రైతుది. ఎలాగైనా ఈసారి మంచి దిగుబడులు సాధించాలని పైరు చీడ పీడల బారిన పడకుండా కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చాడు. వేలాది రూపాయలు పెట్టి ఎప్పటికప్పుడు మందులు పిచికారీ చేశాడు. చివరకు చలి తీవ్రత, పొగమంచు ఆశలపై నీళ్లు చల్లాయి. ఇప్పటి వరకు చెట్లకు పూత పూయలేదు.

కర్నూలు(అగ్రికల్చర్): ఈసారి వ్యవసాయం రైతులకు కలిసి రాలేదు. తొలుత అధిక వర్షాలు, తర్వాత వర్షాభావంతో ఖరీఫ్ నిరాశకు గురి చేస్తే, వరుస తుఫానులు రబీ ఆశలను దెబ్బతీశాయి. ఈ క్రమంలో కొందరు రైతులు మామిడి తోటలపై నమ్మకం పెంచుకుంటే ప్రస్తుతం నెలకొన్న చలి తీవ్రత ప్రతికూలంగా మారింది. మామిడి తోటలు ఎక్కువగా ఉన్న జిల్లాల్లో ఉమ్మడి కర్నూలు జిల్లా కూడా ఒకటి. ఈ జిల్లాలో మామడి తోటలు భారీగానే ఉన్నాయి. మామిడితోటలకు పెట్టింది పేరు బనగానపల్లె ప్రాంతం. బనగానపల్లె, అవుకు, సంజామల, కోవెలకుంట్ల, కొలిమిగుండ్ల, పాణ్యం, వెల్దురి, బేతంచెర్ల తదితర మండలాల్లో భారీగా మామడి తోటలున్నాయి. దీనికి తోడు గత ప్రభుత్వ ప్రోత్సాహంతో 2019 నుంచి 2024 వరకు ఉమ్మడి జిల్లాలో మామిడి తోటలు విస్తారంగా అభివృద్ధి చెందాయి. ఒకవైపు ఉపాధి నిధులతో 100 శాతం సబ్సిడీ ఇస్తుండటం, మరోవైపు ఉద్యాన శాఖ ఆకర్షనీయమైన రాయితీల వల్ల మామిడితోటలు పెరిగాయి.

### కర్నూలు జిల్లాలో విభిన్న పరిస్థితి

జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో మామిడి పూత కొంత కనిపిస్తుండగా..తూర్పు ప్రాంతంలో ఇంకా పట్టే దశలోనే ఉంది. ఈభిన్న పరిస్థితికి వాతావరణంలో మార్పే కారణంగా కనిపిస్తోంది. గతంలో ఎప్పుడూ లేని విధంగా జిల్లాలో చలి వాతావరణం నెలకొంది. ఉష్ణోగ్రతలు 10-11 డిగ్రీలకు పడిపోయాయి. ఈ వాతావరణం మామిడికి ఇబ్బందికరంగా మారింది. చల్లని వాతావరణం ఉంటే తోటల్లో కొత్త చిగుళ్ల వస్తాయి. నేడు పలు ప్రాంతాల్లో చలి ఎక్కువగా ఉంది. ఈ కారణంగా మామిడిలో కొత్త చిగుళ్ల కనిపిస్తున్నాయి.



పత్తికొండ, దేవనకొండ. తుగ్గలి, గూదూరు, సి.బెళగల్ ప్రాంతాల్లో 50 శాతం వరకు మామిడి పూత వచ్చింది. వెల్దుర్తి, ఓర్వకల్లు, బేతంచెర్ల, అవుకు, బనగానపల్లి, కృష్ణగిరి, కల్లూరు, కోవెలకుంట్ల తదితర ప్రాంతాల్లో 30 నుంచి 40 శాతం వరకే పూత వచ్చింది. మామూలుగా అయితే జనవరి మొదటి పక్షంలోపు అన్ని ప్రాంతాల్లోని మామిడిలో 80 శాతంపైగా పూత రావాలి. వాతావరణం చల్లగా ఉండటం, పొగమంచు ప్రభావం ఎక్కువగా ఉండటం ద్వారా పలు ప్రాంతాల్లో పూత ఆలస్యమవుతోంది. ఒకతోటలో 100 చెట్లు ఉంటే ఇందులో 35-40 శాతం చెట్లు పూతకు వచ్చాయి. మిగిలిన చెట్లలో పూత ఆలస్యమవుతోంది. జనవరి మొదటి పక్షం గడుస్తున్నా ఆశించిన మేర పూత పట్టకపోవడం రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. మరోవైపు చలి తీవ్రత వల్ల తేనెమంచు, పురుగుల బెడద పెరుగుతోంది. ఇది మామిడి రైతులను నిరాశకు గురి చేస్తోంది.

### వచ్చిన పూత నిలిచేనా...

కొన్ని ప్రాంతాల్లో పూత ఆశాజనకంగా వచ్చినప్పటికీ నిలిస్తేనే కాపు బాగుంటుంది. సంక్రాంతి తర్వాత ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. ఉష్ణోగ్రతలు పెరిగినప్పుడు పూత పిందె రాలిపోతుంది. 2022-23, 2023-24 సంవత్సరాల్లో ఆరంభంలో పూత బాగానే వచ్చినప్పటికి తర్వాత ఎండల ప్రభావంతో 60 శాతంపైగా రాలిపోయింది. ఈ సారి కొన్ని ప్రాంతాల్లో పూత విశేషంగా వచ్చినప్పటికి ఎంత వరకు నిలిచి కాపుగా మారుతుందనేది ప్రశ్నార్థకం. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 16000 ఎకరాల్లో మామిడి తోటలు ఉన్నాయి.ఇందులో కర్నూలు జిల్లాలో 4848 ఎకరాలు, నంద్యాల జిల్లాలో 10,167 ఎకరాల్లో మామిడి తోటలు అభివృద్ధి చెందాయి. ఇప్పటి వరకు 40 శాతం తోటల్లో 50 శాతంపైగా పూత వచ్చింది. 50 శాతం తోటల్లో 30 శాతం వరకే పూత వచ్చింది. 10 శాతం తోటల్లో ఇంకా పూత రాలేదు. పూత రావడంలో హెచ్చు తగ్గులుండటానికి వాతావరణ పరిస్థితులే కారణమని ఉద్యాన అధికారులు పేర్కొన్నారు. జిల్లాలో అభివృద్ధి చెందిన మామిడిలో 70 నుంచి 80 శాతం వరకు బేనిసా ఉంటోంది. బేనిసా చెట్లు ఒక ఏడాది బాగా కాపు ఇస్తే... మరుసటి ఏడాది కాపునకు రావు. మామిడిలో చాల వరకు పూత రాకపోవడానికి ఇది కూడా ఒక కారణమేనన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇదిలా ఉంటే పూతను బట్టి మామడి కొనుగోలు యత్నాలు జరుగుతాయి. పూత బాగా నిలిస్తే ఎకరాకు 7-8 టన్నుల వరకు దిగుబడి వస్తుంది. ఈ సారి వాతావరణం ప్రతికూలతతో దిగుబడులు తగ్గే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

### గతేడాది పూత బాగుండేది

నాకు రెండు ఎకరాల్లో మామిడి తోట ఉంది. గతంలో ఈ సమయానికి మామిడి చెట్లకు పూత బాగా ఉండేది. ఇప్పటి వరకు ఆశించిన మేర పూత లేదు. తేమశాత ఎక్కువ కవడామో లేక వాతావరణ ప్రభావమో తెలియదు. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టాను. పంట రాకపోతే ప్రభుత్వం అదుకోవాలి.

### దిగుబడిపై ప్రభావం

నేను బనగానుపల్లె, పాణ్యం, బేతంచర్ల మండలాల్లో సుమారు 14 ఎకరాల తోటలను రూ.3 లక్షల కౌలు ఇచ్చి తీసుకున్నాను. దీనికితోడు మందుల పిచికారీ తదితర వాటి కోసం ల్చక్షకు పైగా ఖర్చు చేశాను. సాధారణంగా ఈ సమయానికి పూత వచ్చి ఉండాలి. ఆలస్యం కావడంతో దిగుబడిపై ప్రభావం పడే అవకాశం ఉంది.- పాంషా, మామిడి తోటల కౌలు రైతు, బనగానపల్లె

### మామిడిలో పూతరాకపోతే ఇలా చేయాలి

పలు ప్రాంతాల్లో మామిడిలో పూత రావడం ఆలస్యమ్పవుతోంది. పూత రాని పక్షంలో 13-0-45 రసాయన ఎరువు 10 గ్రాములు, 3 గ్రాముల సల్ఫర్, 1.6 ఎంఎల్ మోనోక్రోటోపాస్ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. దీంతో పాటు పూత రానితోటల్లో పొగపెట్టాలి. ఇలా చేయడం ద్వారా పూత వచ్చే అవకాశం ఉంది. మరో 10-15 రోజుల్లో అన్ని ప్రాంతాల్లోని అన్ని తోటల్లో పూత వచ్చే అవకాశం ఉంది. పూత వచ్చిన తర్వాత చెట్లకు ఎరువులు వేసి తేలికపాటి నీటి తడులు ఇవ్వాలి. పూత వచ్చిన తోటల్లో చీడపీడల యాజమాన్యంలో భాగంగా సాఫ్-2 జిఎం, క్లోరోఫైరిఫాస్ 2 ఎంఎల్, బోరాన్ ఒక గ్రాము లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. పచ్చి పూత ఉన్నట్లైతే ఇమిడాక్లోఫ్రిడ్ 0.3 గ్రాములు, హెక్షాకొనజోల్ 1 ఎంఎల్ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాల్సి ఉంది.

## హమాస్-ఇజ్రాయెల్ ఒప్పందం, ఆ ఘనత ఎవరికంటే..

ఇజ్రాయెల్-హమాస్ మధ్య శాంతి ఒప్పందం ఓ కొలిక్కి రావడంపై అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బంధీలను విడిచిపెట్టడంతో పాటు కాల్పుల విమరణ ఒప్పందానికి సిద్ధపడడంతో ఇరువర్గాలను ట్రంప్ మెచ్చుకున్నారు. అయితే.. మరో ఐదు రోజుల్లో ఆయన వైట్‌హౌజ్‌లో అడుగుపెట్టబోతున్న సంగతి తెలిసింది. ఈలోపే గాజా యుద్ధం ముగింపు దిశగా అడుగు పడడాన్ని ఆయన తన విజయంగా అభివర్ణించుకుంటున్నారు. "కిందటి ఏడాది నవంబర్‌లో అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో మేం చారిత్రక విజయం సాధించాం. ఆ ఫలితమే ఈ కాల్పుల విరమణ ఒప్పందం అని తన ట్రూత్ సోషల్‌లో ఓ పోస్ట్ ఉంచారు. నిబద్ధతతో కూడిన తన పరిపాలన.. శాంతి, సామరస్యంతో ప్రపంచానికి శక్తివంతమైన సంకేతాలను పంపిందని విశ్వసిస్తున్నట్లు చెబుతున్నారాయన. ఇజ్రాయెల్ సహా మా మిత్రపక్షాలతో మేం(అమెరికా) సత్సంబంధాలు కొనసాగిస్తాం. అలాగే.. గాజాను మళ్లీ ఉగ్రవాదులకు స్వర్గధామంగా మార్చబోం అని ఆయన రాసుకొచ్చారు. తాజాగా హమాస్‌కు ట్రంప్ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. తాను అధ్యక్ష బాధ్యతలు చేపట్టకముందే హమాస్ ఉగ్రవాద సంస్థ చెరలో ఉన్న బందీలను విడిచిపెట్టాలని స్పష్టం చేశారు. లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. తాను అధ్యక్ష బాధ్యతలు చేపట్టేసరికి బందీలు తిరిగి రాకపోతే పశ్చిమాసియాలో ఆకస్మిక దాడులు జరుగుతాయని హెచ్చరించారు.కాగా, హమాస్‌కు ట్రంప్ ఇలా సీరియస్ వార్నింగ్ ఇవ్వడం ఇదేమీ మొదటిసారి కాదు. గతేడాది డిసెంబర్‌లో కూడా తీవ్రంగా హెచ్చరించారు. పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు చల్లార్చేందుకు అమెరికా సహా పలు దేశాలు నిర్విరామంగా కృషి చేస్తూ వస్తున్నాయి. గాజా శాంతి స్థాపనకు మధ్యవర్తిత్వం వహించిన ఈజిప్ట్, ఖతార్‌ల పాత్ర గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. అయితే ఆ టైంలో(కిందటి ఏడాది మే చివర్లో) ఇజ్రాయెల్, హమాస్ మధ్య ఉద్రిక్తతలను చల్లార్చే దిశగా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కొత్త ఒప్పంద ప్రతిపాదనను తీసుకొచ్చారు. బందీల విడుదలతోపాటు కాల్పుల విరమణకు అందులో పిలుపునిచ్చారు. ఖతార్ ద్వారా హమాస్‌కు సైతం ఆ ఒప్పందం చేరవేశారు. ఇక గత కొన్ని వారాలుగా ఎడతెగక సాగిన చర్చలు, దఫదఫాలుగా బందీల విడుదలకు హమాస్ అంగీకరించడం, తమ కారాగారాల్లో మగ్గుతున్న వందలమంది పాలస్తీనియన్లను విడిచిపెట్టేందుకు ఇజ్రాయెల్ తలూపడం వంటి పరిణామాలు ఒప్పందం కుదిరేందుకు దోహదం చేశాయి.



బైడెన్ ప్రతిపాదించిన ఒప్పందం ఇదే..

మొదటి దశ

ఇది ఆరు వారాలు కొనసాగుతుంది. ఇందులో ఇజ్రాయెల్-హమాస్ బలగాలు పూర్తిస్థాయిలో కాల్పుల విరమణను పాటించాలి. గాజాలోని జనాలు ఉండే ప్రాంతాల నుంచి ఇజ్రాయెల్ బలగాలు వెనుదిరగాలి. వందల మంది పాలస్తీనా ఖైదీలను ఇజ్రాయెల్ విడుదల చేయాలి. ప్రతిగా మహిళలు, వృద్ధులు సహా పలువురు బందీలను హమాస్ అప్పగించాలి.

రెండో దశ

సైనికులు సహా సజీవ ఇజ్రాయెలీ బందీలందరినీ హమాస్ విడిచిపెట్టాలి. గాజా నుంచి ఇజ్రాయెల్ బలగాలు పూర్తిగా వెనక్కి వచ్చేయాలి.

మూడో దశ

గాజాలో పునర్నిర్మాణ పనులు భారీస్థాయిలో ప్రారంభమవుతాయి. బందీలుగా ఉన్నప్పుడు ప్రాణాలు కోల్పోయినవారి అవశేషాలను వారి కుటుంబసభ్యులకు అప్పగించాలి. అయితే.. బైడెన్ ప్రతిపాదించిన ఒప్పంద సూత్రాలకే ఇరు వర్గాలు అంగీకరించాయా? లేదంటే అందులో ఏమైనా మార్పులు జరిగాయా? అనేదానిపై స్పష్టత రావాల్సి ఉంది. మధ్యవర్తులు చెబుతున్న సమాచారం ప్రకారం.. తొలి దశలో యుద్ధం నిలిపివేతపై చర్చలను ప్రారంభించడంతో పాటు, ఆరు వారాల పాటు కాల్పుల విరమణ పాటించాలి. హమాస్ చెరలో బందీలుగా ఉన్న సుమారు 100 మందిలో 33 మందిని ఈ సమయంలో విడిచిపెట్టాలి" అని ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే.. ప్రపంచమంతా ఎన్నాళ్లుగానో ఎదురు చూస్తున్న గాజా కాల్పుల విరమణ ఒప్పందం ఎట్టకేలకు కుదిరింది. ఖతార్ రాజధాని దోహా ఇందుకు వేదికైంది. 15 నెలలుగా కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలుకుతూ బుధవారం ఇజ్రాయెల్-హమాస్‌లు ఓ అంగీకారానికి వచ్చినట్లు మధ్యవర్తులుగా వ్యవహరిస్తున్న ప్రతినిధులు ధృవీకరించారు. ఈ ఒప్పందంపై గురువారం ప్రకటన చేసేందుకు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సన్నద్ధమవుతున్నారు.

ఖతార్ పాత్ర ప్రత్యేకం..

కాల్పుల విరమణ ఒప్పందానికి అమెరికా, ఖతార్, ఈజిప్టులు మధ్యవర్తిత్వం వహించాయి. ఈక్రమంలో రెండుసార్లు కాల్పుల విరమణపై చర్చలు జరగ్గా అవి ఫలించలేదు. అయితే గాజాలో శాంతి స్థాపన కోసం ఖతార్ చేసిన మధ్యవర్తిత్వ ప్రయత్నాలు మొదటి నుంచి ఆసక్తికరంగా సాగాయి. 2012 నుంచి దోహాలో హమాస్ తన కార్యకలాపాలను నిర్వహిస్తోంది. దీంతో పశ్చిమాసియా ఉద్రిక్తతలను చల్లార్చే ప్రయత్నాల్లో ఖతార్ కీలకంగా వ్యవహరిస్తుందని తొలి నుంచి చర్చ నడుస్తోంది. అందుకు తగ్గట్లే ఖతార్ ఈ చర్చల్లో ముందుకు వెళ్లింది కూడా. అయితే ఒకానొక దశలో అమెరికా ప్రతిపాదించిన ఒప్పందంపై హమాస్ వెనక్కి తగ్గింది. దీంతో మధ్యవర్తిత్వం వహించే ప్రయత్నాలను ఖతార్ నిలిపివేసిందన్న కథనాలు చక్కర్లు కొట్టాయి. అయితే ఖతార్ వాటిని ఖండించింది. అదే సమయంలో దోహాలో హమాస్ కార్యకలాపాలను బహిష్కరించాలని అమెరికా ఇచ్చిన పిలుపును కూడా ఖతార్ పక్కన పెట్టి మరీ చర్చలకు ముందుకు తీసుకెళ్లి పురోగతి సాధించింది ఖతార్.

గాజా బాధ్యత ఎవరిది?

తాజా ఒప్పందంపై పలు అనుమానాలు నెలకొన్నాయి. ఈ ఒప్పందం ఇజ్రాయెల్-హమాస్ మధ్య యుద్ధానికి శాశ్వత ముగింపు పలుకుతుందా? అనే ప్రశ్న తలెత్తుతోంది. ఇజ్రాయెల్ బలగాలు గాజా నుంచి పూర్తిగా వెనక్కుమళ్లుతాయా?.. లేకుంటే పాక్షికంగానే జరుగుతుందా?. భవిష్యత్తులో కాల్పుల విరమణ ఉల్లంఘన జరగకుండా ఉంటుందా? అన్నింటికి మించి.. యుద్ధంతో నాశనమైన గాజా ప్రాంతాన్ని ఎవరు పాలిస్తారు? దాని పునర్నిర్మాణానికి ఎవరు బాధ్యత తీసుకుంటారు అనే ప్రశ్నలపై స్పష్టత రావాల్సి ఉంది. ఒకవైపు కాల్పుల విరమణ ప్రతిపాదనకు అంగీకరించినట్లు హమాస్ తెలిపింది. అయితే ఒప్పందం తుది ముసాయిదాపై ఇంకా కసరత్తు జరుగుతోందని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కార్యాలయం పేర్కొంది. మరోవైపు తాజా ఒడంబడికకు నెతన్యాహు క్యాబినెట్ ఆమోదం తెలపాల్సి ఉంది. కొద్ది రోజుల్లోనే ఈ లాంఛనం పూర్తికావచ్చని భావిస్తున్నారు. ఒప్పందం ఆదివారం నుంచి అమలులోకి వస్తుందని మధ్యవర్తిత్వం వహించిన ఖతార్ ప్రధాని షేక్ మహమ్మద్ బిన్ అబ్దుల్ రహ్మాన్ అల్‌థానీ ప్రకటించారు. అక్టోబరు 7, 2023న సరిహద్దులు దాటి ఇజ్రాయెల్‌లో ప్రవేశించి 1200 మంది ఆ దేశ పౌరులను హతమార్చి, 250 మందిని బందీలుగా చేసుకోవడం ద్వారా హమాస్ మధ్య ఆసియాలో యుద్ధానికి బీజం వేసింది. హమాస్‌కు మద్దతుగా హెజ్‌బొల్లా, హూతీ ఉగ్రవాదులు ఇజ్రాయెల్‌పై దాడులకు దిగాయి. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య పరస్పర క్షిపణి దాడులకు పాల్పడ్డాయి. 46 వేల మంది పాలస్తీనియన్లు ఇజ్రాయెల్ దాడుల్లో మృతి చెందారు.తాజా పరిణామం గాజాలో నిరాశ్రయులైన వేలమంది తిరిగి కోలుకోవడానికి, ఆ ప్రాంతానికి పెద్ద ఎత్తున మానవతా సహాయం అందడానికి ఉపకరించనుంది.

## ఆరోగ్య.. సంతాన ప్రదాత : మల్లూరు నరసింహస్వామి



హిరణ్యకశిపుడి ఆగడాలను అంతమొందించడానికి భక్త ప్రహ్లాదుడికి ముక్తిని ప్రసాదించడానికి శ్రీహరి ఎత్తిన అవతారమే నరసింహావతారం. ఆ నృసింహ దేవుడు తన ఉనికిని చాటుకోవడానికి అనేక క్షేత్రాలలో అవతరించాడు. అలాంటి పుణ్య క్షేత్రాలు తెలుగు రాష్ట్రాలలో తొమ్మిది ఉన్నాయి. వాటినే మనం నవ నరసింహ క్షేత్రాలని పిలుస్తున్నాం.. ఆ నవ నరసింహ క్షేత్రాలలో మొట్టమొదటి క్షేత్రంగా మల్లూరు హేమాచల లక్ష్మి నరసింహ క్షేత్రం ప్రసిద్ధి చెందింది. వరంగల్ జిల్లా మంగ పేట మండలంలో ఉన్న ఈ క్షేత్రంలో స్వామి హేమాచల లక్ష్మి నరసింహస్వామిగా పూజాదికాలు అందుకుంటున్నాడు. సంతాన, ఆరోగ్య ప్రదాతగా విశేష ఖ్యాతిగడించాడు స్వామి. వరంగల్ పట్టణానికి 135 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ అటవీ వనాలు కొండలు మధ్య, ఆహ్లాదకరమైన వాతావరణంలో అలరారుతోంది. మల్లూరు గ్రామానికి ఎనిమిది కిలోమీటర్లు దూరంలో ఉన్న ఈ ఆలయం హేమాచలం అనే కొండ మీద అలరారుతోంది. హేమాచల నరసింహ స్వామిని దర్శించుకోవడం వల్ల సమస్త శత్రు బాధలు తీరుతాయంటారు. ఇక్కడి స్వామి వారి మూర్తి అయిదు వేల సంవత్సరాల నాటిదని ఇక్కడి ఆధారాల ద్వార తెలుస్తోంది. సాక్షాత్తు దేవతలే ఇక్కడ స్వామివారిని ప్రతిష్టించినట్లు చెబుతారు. గర్భాలయంలో స్వామి వారి మూర్తి మానవ శరీరంలా మెత్తగా దర్శనమిస్తుంది . స్వామి వారి ఛాతీ మీద రోమాలు దర్శనమిస్తాయి. అలాగే స్వామి వారి శరీరాన్ని ఎక్కడ తాకినా మెత్తగా ఉంటుంది. ఉదర భాగం కూడా మానవ శరీరంలా మెత్తగా ఉండి.. మనుషులకు వచ్చినట్టే చెమట కూడా వస్తుంది. స్వామి వారి నాభి భాగంలో ఓ రంధ్రం దర్శనమిస్తుంది. దీనినుంచి నిరంతరం ఓ ద్రవం కారుతుంటుంది. దీనిని అదుపు చేయడానికి ఆ భాగంలో గంధాన్ని పూస్తారు. పూర్వకాలంలో స్వామి వారి విగ్రహాన్ని తరలించినపుడు, బొడ్డు దగ్గర ఇలా రంధ్రం పడిందంటారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఆ బొడ్డు భాగంలో ఉంచిన గంధాన్నే ప్రసాదంగా ఇస్తారు.

ఆరోగ్యామృతం ఆ నీరు

ఇక స్వామివారి పాదాల చెంత నుంచి నిత్యం ఒక జలధార ప్రవహిస్తూ ఉంటుంది. దానినే చింతామణి జలధారగా పిలుస్తారు. ఈ నీరు కొద్ది కొద్దిగా కొన్ని రోజుల ?ౖటు తాగితే అన్ని రోగాలూ తగ్గిపోతాయనీ ఆ జలం సర్వ రోగ నివారిణి అనీ, భక్తులు విశ్వసిస్తారు స్వామి పాదాల నుంచి వచ్చే ఆ నీరు చింతామణి జల పాతాన్ని సమీపించే లోపు అనేక ఔషధ విలువలు గల చెట్ల క్రింది నుండి రావడం వల్ల ఆ నీటికి అంతటి శక్తి పెంపొందిందని అంటారు. రాణి రుద్రమదేవి అనారోగ్యానికి గురైన సమయంలో ఈ జలపాతంలోని నీటిని తాగడంతో ఆమె అనారోగ్యం నుంచి కోలుకుందని, ఆ తర్వాత అక్కడి నీటి విశిష్ఠత తెలుసుకున్న రుద్రమదేవి ఆ జలపాతానికి చింతామణి అనే పేరు పెట్టింది. చింతామణి జలధార నీటిని ఇప్పుడు కూడా విదేశాలలో ఉన్న తమ వారికి కూడా పంపిస్తూ ఉంటారు స్థానికులు, క్షేత్రాన్ని సందర్శించిన వారు. ఈ జలపాతానికి సమీపంలో మహా లక్ష్మి అమ్మవారి పురాతన మందిరం ఉంది. చింతామణి జల పాతానికి సమీపంలో మరో చిన్ని జల పాతం ఉంది.

ఎలా చేరుకోవాలి?

ములుగు జిల్లాలోని మల్లూరు గ్రామానికి 4 కిలోమీటర్ల దూరంలో హేమాచల నరసింహస్వామి ఆలయం ఉంది. మల్లూరు క్షేత్రానికి వరంగల్ నుంచి నేరుగా చేరుకోవచ్చు. అలాగే ఖమ్మం జిల్లా మణుగూరు పట్టణానికి కూడా ఇది సమీపంలో ఉండడం వల్ల మణుగూరు నుంచి కూడా ఈ క్షేత్రానికి చేరుకోవచ్చు.

# పాక్ యువ పేసర్ సంచలన నిర్ణయం



పాకిస్తాన్ ఫాస్ట్ బౌలింగ్ సెన్సేషన్ ఇహసానుల్లా సంచలన నిర్ణయం తీసుకున్నాడు. 22 ఏళ్లకే పాకిస్తాన్ క్రికెట్ లీగ్‌కు (%ూూా%) గుడ్‌బై చెప్పాడు. నిన్న జరిగిన పీఎస్‌ఎల్-10 డ్రాఫ్ట్‌లో ఏ ఫ్రాంచైజీ కొనుగోలు చేయకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నాడు. ఫ్రాంచైజీలు పట్టించుకోకపోవడంతో చిర్రెత్తిపోయిన ఇహసానుల్లా ఇకపై పాకిస్తాన్ సూపర్ లీగ్ ఆడనని శపథం చేశాడు. వాస్తవానికి ఇహసానుల్లా తరుచూ గాయాల బారిన పడుతుండటంతో అతన్ని ఏ ఫ్రాంచైజీ కొనుగోలు చేయలేదు. దేశవాలీ క్రికెట్‌లో రాణిస్తున్నా ఇహసానుల్లాపై ఫ్రాంచైజీలు ఆనాసక్తిని ?ప్రదర్శించాయి. ఇహసానుల్లా గంటకు 150 కిమీకు పైగా వేగంతో బౌలింగ్ చేస్తాడు. ఇహసానుల్లాకు పేస్ కింగ్‌గా పేరుంది. పీఎస్‌ఎల్ డ్రాఫ్ట్ అనంతరం ఇహసానుల్లా ఓ టీవీ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని ప్రకటించాడు. తాను కోపంలో ఈ నిర్ణయం తీసుకోలేదని చెబుతూనే పీఎస్‌ఎల్ ఫ్రాంచైజీలపై అసహనం వ్యక్తం చేశాడు. నెలన్నర రోజుల్లో పీఎస్‌ఎల్ ఫ్రాంచైజీలకు తానేంటో తెలిసొచ్చేలా చేస్తానని అన్నాడు. దేశవాలీ క్రికెట్ ఆడి సత్తా చాటుతానని తెలిపాడు. పీఎస్‌ఎల్‌లో కాకుండా దేశవాలీ క్రికెట్‌లో బాగా పెర్ఫార్మ్ చేసి పాకిస్తాన్ జట్టుకు ఎంపికవుతానని అన్నాడు. కాగా, నిన్న జరిగిన పీఎస్‌ఎల్ డ్రాఫ్ట్‌లో అన్ని ఫ్రాంచైజీలు స్టార్ ఆటగాళ్లను ఎంపిక చేసుకుని తమ జట్లను పటిష్టం చేసుకున్నాయి. డ్రాఫ్ట్‌లో డేవిడ్ వార్నర్, కేన్ విలియమ్సన్, డారిల్ మిచెల్, రస్సీ వాన్ డర్ డస్సెన్ లాంటి అంతర్జాతీయ ఆటగాళ్లను ఫ్రాంచైజీలు సొంతం చేసుకున్నాయి. పీఎస్‌ఎల్ 2025లో డేవిడ్ వార్నర్, కేన్ విలియమ్సన్ ఒకే ఫ్రాంచైజీకి ఆడనున్నారు. వీరిద్దరిని కరాచీ కింగ్స్ కొనుగోలు చేసింది. వార్నర్, కేన్ ద్వయం గతంలో ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఆడింది. పాకిస్తాన్ సూపర్ లీగ్ డ్రాఫ్ట్‌లో ఆయా ఫ్రాంచైజీలు సొంతం చేసుకున్న విదేశీ ఆటగాళ్లు..కరాచీ కింగ్స్- డేవిడ్ వార్నర్, కేన్ విలియమ్సన్, జేమ్స్ విన్స్, టిమ్ సీఫర్ట్, ఆడమ్ మిల్నే, మొహమ్మద్ నబీ, లిటన్ దాస్ లాహోర్ ఖలందర్స్- కుసాల్ పెరీరా, డారిల్ మిచెల్, సికందర? రజా, సామ్ కర్రన్, రిషద్ హొసేన్, డేవిడ్ వీస్, సామ్ బిల్లింగ్స్ ముల్తాన్ సుల్తాన్స్- మైఖేల్ బ్రేస్‌వెల్, డేవిడ్ విల్లే, గుడకేశ్ మోటీ, జాన్సన్ ఛార్లెస్, షాయ్ హోప్, జాషువ లిటిల్, క్రిస్ జోర్డన్ ఇస్లామాబాద్ యునైటెడ్- మాథ్యూ షార్ట్, ఆండ్రియస్ గౌస్, బెన్ ద్వార్షుయిష్, రిలే మెరిడిత్, జేసన్ హోల్డర్, రస్సీ వాన్ డర్ డస్సెన్, కొలిన్ మున్రో క్వెట్టా గ్లాడియేటర్స్- ఫిన్ అలెన్, కైల్ జేమీసన్, అకీల్ హొసేన్, రిలీ రొస్సో, మార్క్ చాప్‌మన్, సీన? అబాట్, కుసాల్ మెండిస్ పెషావర్ జల్మీ- బ్రైయాంట్, కార్బిన్ బాష్, అల్జరీ జోసఫ్, ఇబ్రహీం జద్రాన్, నహిద్ రాణా, టామ్ కొహ్లెర్ కాడ్‌మోర్

# స్పోర్ట్స్ న్యూస్

## రాణించిన రబాడ.. ముంబై ఇండియన్స్ ఘన విజయం



సౌతాఫ్రికా టీ20 లీగ్-2025లో ముంబై ఇండియన్స్ కేప్‌టౌన్ రెండో విజయం నమోదు చేసింది. పార్ల్ రాయల్స్‌తో నిన్న (జనవరి 13) జరిగిన మ్యాచ్‌లో 33 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఎంఐ కేప్‌టౌన్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 172 పరుగులు చేసింది. రీజా హెండ్రిక్స్ (37 బంతుల్లో 59బీ 8 ఫోర్లు, సిక్స్) అర్ద సెంచరీతో రాణించాడు. రస్సీ వాన్ డెర్ డస్సెన్ (33 బంతుల్లో 43బీ 3 ఫోర్లు, 2 సిక్సర్లు) ఓ మోస్తరు స్కోర్ చేశాడు. ఆఖర్లో డెలానో పాట్‌గిటర్ (18 బంతుల్లో 29బీ 2 ఫోర్లు, 2 సిక్సర్లు) మెరుపు ఇన్నింగ్స్ ఆడారు. కేప్‌టౌన్ ఇన్నింగ్స్‌లో ర్యాన్ రికెల్టన్ 8, కొలిన్ ఇంగ్రామ్ 7, జార్జ్ లిండే 1, జూనియర్ ఏబీడి 14, అజ్మతుల్లా 2 (నాటౌట్) పరుగులు చేశారు. రాయల్స్ బౌలర్లలో గాలిమ్ 3 వికెట్లు పడగొట్టగా.. ఫోర్టుయిన్, మఫాకా, ముజీబ్ ఉర్ రెహ్మాన్, లుంగి ఎంగిడి తలో వికెట్ దక్కించుకున్నారు. 173 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన రాయల్స్ నిర్ణీత ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 139 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఓపెనర్లు డ్రి ప్రిటోరియస్ (26), జో రూట్ (26), వన్‌డౌన్ బ్యాటర్ సామ్ హెయిన్ (20), ముజీబ్ రెహ్మాన్ (34), మఫాకా (22 నాటౌట్) రెండంకెల స్కోర్లు చేశారు. ఈ లీగ్‌లో ఆడుతున్న ఏకైక భారతీయుడు దినేశ్ కార్తీక్ దారుణంగా విఫలమయ్యాడు. డీకే 7 బంతుల్లో 2 పరుగులు మాత్రమే చేసి ఔటయ్యాడు. కెప్టెన్ డేవిడ్ మిల్లర్ (1) కూడా నిరాశపరిచాడు. ఎంఐ బౌలర్లలో జార్జ్ లిండే 3 వికెట్లు పడగొట్టగా.. రబాడ, కెప్టెన్ రషీద్ ఖాన్ తలో రెండు, అజ్మతుల్లా ఒమర్‌జాయ్ ఓ వికెట్ దక్కించుకున్నారు. రబాడ అద్భుతమైన స్పెల్ వేశాడు. తొలి రెండు ఓవర్లను మెయిడిన్ చేసి రెండు వికెట్లు తీశాడు. మ్యాచ్ విన్నింగ్ స్పెల్ వేసిన రబాడకే ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది. ఈ గెలుపుతో ముంబై ఇండియన్స్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి వెళ్లింది.

# పూరన్ సిక్సర్ల సునామీ..

# బోణీ కొట్టిన ముంబై ఇండియన్స్..

### హోప్ సెంచరీ వృథా




ఇంటర్నేషనల్ లీగ్ టీ20 టోర్నీలో ముంబై ఇండియన్స్ ఎమిరేట్స్ బోణీ కొట్టింది. దుబాయ్ క్యాపిటల్స్‌తో నిన్న (జనవరి 13) జరిగిన మ్యాచ్‌లో 26 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఎంఐ ఎమిరేట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 187 పరుగులు చేసింది. టామ్ బాంటన్ (52 బంతుల్లో 74బీ 9 ఫోర్లు, 2 సిక్సర్లు), నికోలస్ పూరన్ (29 బంతుల్లో 59బీ 2 ఫోర్లు, 6 సిక్సర్లు) అర్ద సెంచరీలతో రాణించారు. కెప్టెన్ నికోలస్ పూరన్ అర డజను సిక్సర్లతో సునామీ సృష్టించాడు. ముంబై ఇన్నింగ్స్‌లో పోలార్డ్ (19 బంతుల్లో 22బీ 2 ఫోర్లు, సిక్స్), ముహమ్మద్ వసీం (18) రెండంకెల? స్కోర్లు చేశారు. క్యాపిటల్స్ బౌలర్లలో గుల్బదిన్ నైబ్ మూడు వికెట్లు పడగొట్టగా.. ఓలీ స్టోన్ 2, చమీరా ఓ వికెట్ దక్కించుకున్నారు. హోప్ సెంచరీ వృథా ఛేదనలో క్యాపిటల్స్ ఓపెనర్ షాయ్ హోప్ (59 బంతుల్లో 101బీ 11 ఫోర్లు, 3 సిక్సర్లు) సెంచరీ చేశాడు. హోప్‌కు మరో ఎండ్ నుంచి ఎలాంటి సహకారం అందలేదు. బెన్ డంక్ (10), బ్రాండన్ మెక్‌ముల్లెన్ (16), గుల్బదిన్ నైబ్ (12) మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. సికందర్ రజా (6), దుసన్ షనక (0) విఫలమయ్యారు. క్యాపిటల్స్ నిర్ణీత ఓవర్లు పూర్తయ్యే సరికి 6 వికెట్లు కోల్పోయి 161 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఫజల్ హక్ ఫారూఖీ, అల్జరీ జోసఫ్ తలో రెండు వికెట్లు పడగొట్టగా.. వకార్ సలామ్‌కిల్, అల్లా ఘజన్‌ఫర్ చెరో వికెట్ దక్కించుకున్నారు. క్యాపిటల్స్ చేసిన స్కోర్‌లో హోప్ ఒక్కడే మూడొంతులు చేయడం విశేషం. 161 పరుగుల్లో హోప్ 101 పరుగులు చేయగా.. మిగతా బ్యాటర్లు, ఎక్స్‌ట్రాల రూపంలో 60 పరుగులు వచ్చాయి.

# టి20 ప్రపంచకప్..

# టీమిండియా ఘన విజయం




కౌలాలంపూర్: ఐసీసీ మహిళల అండర్%-%19 టి20 ప్రపంచకప్‌కు ముందు డిఫెండింగ్ చాంపియన్ భారత జట్టు వార్మప్ మ్యాచ్‌లో భారీ విజయంతో శుభారంభం చేసింది. సోమవారం జరిగిన ఈ సన్నాహక పోరులో భారత్ ఏకంగా 119 పరుగుల భారీ తేడాతో స్కాట్లాండ్‌పై జయభేరి మోగించింది. ముందుగా బ్యాటింగ్ చేపట్టిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 164 పరుగులు చేసింది. కమలిని (23 బంతుల్లో 32) టాప్‌స్కోరర్ కాగా, తెలంగాణ అమ్మాయి గొంగడి త్రిష (26), కెప్టెన్ నికీ ప్రసాద్ (25) సనిక చల్కే (17) సహచరులకూ బ్యాటింగ్ ప్రాక్టీస్ అవకాశమిచ్చేందుకు రిటైర్డ్ అవుట్‌గా వెనుదిరిగారు. ప్రత్యర్థి బౌలర్లలో అమీ బల్డీ (2/13) కాస్త ప్రభావం చూపింది. 3 ఓవర్లు వేసిన ఆమె 13 పరుగులే ఇచ్చింది. తర్వాత లక్ష్యఛేదనకు దిగిన స్కాట్లాండ్‌ను భారత బౌలర్లు 18.5 ఓవర్లలో 45 పరుగులకే ఆలౌట్ చేశారు. వైజాగ్‌కు చెందిన షబ్నమ్ షకీల్, వైష్ణవి శర్మ, సోనమ్ యాదవ్ తలా 2 వికెట్లు తీశారు. సోమవారం జరిగిన మిగతా వార్మప్ మ్యాచ్‌ల్లో ఆస్ట్రేలియా 140 పరుగుల తేడాతో ఆతిథ్య మలేసియాను ఓడించగా, వెస్టిండీస్ 9 పరుగుల తేడాతో నేపాల్‌పై గట్టెక్కింది. అమెరికా జట్టు 13 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌కు షాక్ ఇచ్చింది. బంగ్లాదేశ్ 4 వికెట్ల తేడాతో శ్రీలంకపై గెలుపొందగా, ఇంగ్లండ్ 9 వికెట్ల తేడాతో సమోవాపై ఘనవిజయం సాధించింది. పాకిస్తాన్ 11 పరుగులతో నైజీరియాను ఓడించింది. ప్రధాన టోర్నీ ఈనెల 18 నుంచి జరుగుతుంది. అయితే భారత జట్టు తమ తొలి మ్యాచ్‌ను ఆదివారం వెస్టిండీస్‌తో ఆడుతుంది. రెండేళ్ల క్రితం 2023లో దక్షిణాఫ్రికాలో తొలిసారిగా నిర్వహించిన మహిళల అండర్%-%19 మెగా ఈవెంట్‌లో భారత్ విజేతగా నిలిచింది. ఫైనల్లో 7 వికెట్ల తేడాతో ఇంగ్లండ్‌ను కంగుతినిపించింది.